01ATP04_01ATP04.qxd 04-11-2023 PM 10:58 Page 1

అనంతపురం/శ్రీ సత్యసాయి
తెలుగు జాతీయ దినపత్రిక
వార్త
ఆదివారం 05 నవంబర్ 2023 పేజీలు : 04

అందరూ సమన్వయంతో పనిచేసి

సిఎం పర్యటనను విజయవంతం చేయాలి

- ఏర్పాట్లు అన్నీ పకడ్బంధీగా ఉండాలి
- మంత్రులు పెద్దిరెడ్డి, గుమ్మనూరు

సమావేశంలో మాట్లాడుతున్న మంత్రులు

శ్రీసత్యసాయి జిల్లా, నవంబర్ 04, ప్రభాతవార్త ప్రతినిధి:

అన్ని శాఖలు సమన్వయంగా పని చేసి ముఖ్యమంత్రి పర్యటన విజయవంతం చేయాలని రాష్ట్ర విద్యుత్ శాఖ, అనంతపురం ఇన్‌చార్జ్ మత్రి పెద్ది రెడ్డి రామచంద్రారెడ్డి, రాష్ట్ర కార్మిక శాఖ, శ్రీసత్యసాయి జిల్లా ఇన్‌చార్జ్ మంత్రి గుమ్మనూరు జయరాంలు సంయుక్తంగా పేర్కొన్నారు. ఈ నెల 7వ తేదిన వైఎస్ఆర్ రైతుభరోసా,పిఎం కిసాన్ సొమ్మును విడుదల చేసేందుకై విచ్చేస్తున్నందున శనివారం జిల్లా కలెక్టర్‌కార్యాలయంలోని స్పందన సమావేశ మందిరంలో ముఖ్యమంత్రి పర్యటన కోసం చేపట్టవలసి ఏర్పాట్లు, భద్రతాచర్యల పై వారు సమీక్షించారు. ఈ సమీక్షా సమావేశంలో జిల్లా కలెక్టర్ పి.అరుణ్‌బాబు, ఎస్‌పి ఎస్.వి.మాధవ రెడ్డి, ఎంపి గోరంట్ల మాదవ్, ఎమ్మెల్యేలుశంకర్‌నారాయణ, సిద్దారెడ్డి, దుద్దుకుంట శ్రీధర్ రెడ్డి, ఎమ్మెల్సీ మంగమ్మ, ఉమ్మడి జిల్లాల జడ్పి ఛైర్‌పర్సన్ బోయ గిరిజమ్మ, జిల్లా ఉన్నతాదికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రులు పెద్ది రెడ్డి రామచంద్రారెడ్డి మాట్లాడుతూ, ముఖ్యమంత్రి పర్యటనలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకుండా అధికారులు వారికి కేటాయించిన విధులను సక్రమంగా నిర్వహించాలన్నారు. పార్కింగ్ తదితర విషయాలను ప్రత్యేకంగా దృష్టి సారించాలని, సభకు వచ్చే రైతులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా చూడాలని సూచించారు. జిల్లా ఇన్‌చార్జ్ మంత్రి గుమ్మనూరు జయరాం మాట్లాడుతూ, రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న రైతులకు వైఎస్ఆర్ రైతుభరోసా -పిఎం కిసాన్ పథకం నిధుల సొమ్మును ఇక్కడి నుండి విడుదల చేయనున్నారని, 7వ తేది ఉదయం 09:30 గంటలకు పుట్టపర్తి ఏయిర్‌పోర్టుకు చేరుకుంటారన్నారు. అక్కడి నుండి సభా వేదికకు చేరుకోవడం, సభలో చేపట్టవలసిన ఏర్పాట్లు, సభకు తరలివచ్చేప్రజల దాహార్తి తీర్చేందుకు చేపట్టవలసిన చర్యలు తదితర వాటిని మంత్రులు సమీక్షించారు. ఏర్పాట్లన్ని పకడ్బందీగా ఉండాలని, ఈ నెల 6వ తేదిలోపు ఏర్పాట్లు మొత్తం పూర్తవ్వాలని ఆదేశించారు. అనంతరం పుట్టపర్తి శివారు ప్రాంతంలోని వైజంక్షన్‌లో ఉన్న సభావేదిక(ప్రైవేటు క్రికెట్ మైదానము)ను పరిశీలించి సంబంధిత అధికారులకు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయాధికారి సుబ్బారావు, పిఆర్ఎస్ఇ గోపాల్ రెడ్డి, డిఎంహెచ్ఓ డా.ఎస్.వి.కృష్ణారెడ్డి, డిసిహెచ్ఎస్ డా.ఎం.టి.నాయక్, డిసిఓ కృష్ణానాయక్, జిల్లా పరిశ్రమల అధికారిచాంద్‌బాషా, పుట్టుపరిశ్రమ శాఖ జెడి పద్మమ్మ, ఆర్‌డబ్ల్యూఎస్ ఎస్ఇ రషీద్‌ఖాన్, సర్వేఅండ్ ల్యాండ్ రికార్డ్స్ ఎడి రామకృష్ణ, ఎపిఎంఐపి పిడి సుదర్శన్, జిల్లాఉద్యాన శాఖ అధికారి

జిల్లాలో నెలకొన్న కరువు పరిస్థితులపై ప్రతిపాదనలు సిద్ధం చేయాలి

మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ ఎం.గౌతమి, హాజరైన అధికారులు

అనంతపురం కలెక్టరేట్, నవంబర్ 4 ప్రభాతవార్త

జిల్లాలో కరువు పరిస్థితులు నెలకొన్న సందర్భంగా ఆయా శాఖల పరిధిలో నష్టనివారణ చర్యలు, పరిహారం, చేపట్టబోయే కార్యక్రమాలపై ప్రతిపాదనలు సిద్ధం చేయాలని జిల్లా కలెక్టర్ ఎం.గౌతమి సంబంధితశాఖల అధికారులను ఆదేశించారు. శనివారం అనంతపురం కలెక్టరేట్‌లోని మినీ కాన్ఫరెన్స్ హాల్‌లో డ్రాట్ మెమోరాండం ప్రతిపాదనలపై సంబంధిత శాఖల అధికారులతో జిల్లా కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో వ్యవసాయ, ఉద్యాన, పశుసంవర్ధక, ఆర్‌డబ్ల్యుఎస్, పబ్లిక్‌హెల్త్‌శాఖల పరిధిలో నష్ట నివారణ చర్యలు, పరిహారం చేపట్టబోయే కార్యక్రమాలపై నివేదికలను ప్రొఫార్మా రూపంలో త్వరితగతిన అందించాలన్నారు. ముఖ్యంగా వ్యవసాయ, ఉద్యాన, పశుసంవర్ధక, గ్రామీణ నీటి సరఫరా శాఖలు, పట్టణ ప్రాంతాల్లో తాగునీటి పరిస్థితి విషయంపై క్షేత్రస్థాయిలో నెలకొన్న పరిస్థితులపై నివేదికలు వీలైనంత త్వరగా సిద్ధం చేయాలని ఆదేశించారు. జిల్లాలో కరువు ఛాయలు నెలకొన్న నేపథ్యంలో రాబోయే రెండు, మూడు నెలలు అధికారులు అంతా అత్యంత అప్రమత్తంగా వుండాలన్నారు. క్షేత్రస్థాయిలో పర్యటనలు చేపట్టి వాస్తవ పరిస్థితులను నివేదికల రూపంలో జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకరావాలన్నారు. జిల్లాలోని పుట్లూరు, యల్లనూరు, రాయదుర్గం, గుంతకల్లు, గుత్తి, ఉరవకొండ, తదితర ప్రాంతాల పరిధిలో తాగునీటి సమస్యపై ప్రత్యేక దృష్టి సారించాలని, ఎక్కడా నీటి ఎద్దడి నెలకొనకుండా సత్వర నివారణ చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ సమావేశంలో డిఆర్ఓ గాయత్రిదేవి, స్పెషల్ డిప్యూటి కలెక్టర్ ఆనంద్, సిపిఓ అశోక్‌కుమార్‌రెడ్డి, ఎల్‌డిఎం సత్యరాజ్, ఐసిడిఎస్ పిడి శ్రీదేవి, ఆర్‌డబ్ల్యుఎస్ ఎస్ఇ ఇహషాన్‌బాష, వ్యవసాయశాఖ జెడి ఉమామహేశ్వరమ్మ, పశుసంవర్ధకశాఖ జెడి సుబ్రమణ్యం, హార్టికల్చర్ డిడి రఘునాథరెడ్డి, డిఎస్ఓ శోభారాణి, హెచ్‌ఎల్‌సి ఎస్ఇ రాజశేఖర్, పబ్లిక్ హెల్త్ ఇఇ సతీష్‌రెడ్డి, రేకులకుంట ఏఆర్ఎస్ ప్రధాన శాస్త్రవేత్త సహదేవరెడ్డి, గ్రౌండ్ వాటర్ డిడి, వివిధ శాఖల జిల్లా అధికారులు, పాల్గొన్నారు.

అట్టహాసంగా మహాగణపతి ప్రతిష్ట మహోత్సవం

- పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే దంపతులు, మాజీ మంత్రి కాలవ శ్రీనివాసులు

శ్రీ మహాగణపతి ప్రతిష్ట మహోత్సవంలోని దృశ్యాలు

అనంతపురం అర్బన్, నవంబర్ 4 ప్రభాతవార్త

ఎస్కెయూ కేంద్రీయ విద్యాలయం ఎ దురుగా ఆకుతోటపల్లిలో శ్రీ మహాగణపతి ప్రతిష్ట మహోత్సవం ఘనంగా నిర్వహించారు. శనివారం పూజల అనంతరం ప్రతిష్ట మహోత్సవం నిర్వహించారు. గత రెండు రోజులుగా పూజా కార్యక్రమాలు నిర్వహించారు. మాజీ శాసనసభ్యులు వైకుంఠం ప్రభాకర్‌చౌదరి, వైకుంఠం విజయలక్ష్మి, కుమారుడు వైకుంఠం మధుకర్‌చౌదరి, కోడలు హర్షిని పూజా కార్యక్రమంలో పాల్గొని మహాగణపతి ప్రతిష్ట మహోత్సవాన్ని నిర్వహించారు. అనంతరం భక్తులకు అన్న ప్రసాదాలు పంపిణీ చేశారు. మాజీ మంత్రి కాలవ శ్రీనివాసులు హాజరై మహాగణపతి పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సాకే గంపన్న, తలారి ఆదినారాయణ, దేవళ్ల మురళీ, సాలార్‌బాషా, గౌస్, మారుతికుమార్‌గౌడ్, డిష్ న ఆగరాజు, రంగాచారి, నెట్‌కాన్ చంద్ర, దాసరి శ్రీధర్, బంగి నాగ, అజీజ్, గో పాల్‌గౌడ్, నారాయణస్వామి యాదవ్, సుధాకర్ యాదవ్, కుంచపు వెంకటేష్, పెద్ద మారెప్ప, జేయం బాషా, రఫిక్ అహ్మద్, గుర్రం నాగభూషణ, ముక్తియార్, ఈటె స్వామిదాస్, డాక్టర్ లక్ష్మిప్రసాద్, మనోహర్, సిపిఐ మల్లికార్జున, గంటల నారాయణరెడ్డి, సురేంద్ర, చిర్రోళ్ల రామాంజినేయులు, తెలుగు మహిళలు స్వప్న, విజయశ్రీరెడ్డి, సంఘ తేజశ్విని, సరళ, జానకి, సుజాత, దళవాయి రమాదేవి, మ హేశ్వరి, కృష్ణవేణి, తదితర టిడిపి నాయకులు పాల్గొన్నారు.

జగనన్న పాలనలో తలెత్తుకు తిరుగుతున్న బడుగులు

- డిప్యూటీ సీఎం అంజాద్‌బాషా

2024లో టిడిపి, జనసేన బొంద పెట్టాలి : మాజీ మంత్రి అనిల్

బస్సు యాత్రలో మాట్లాడుతున్న డిప్యూటీ సీఎం అంజాన్ బాషా

అనంతపురం, నవంబర్ 4 ప్రభాతవార్త బ్యూరో

వైఎస్ఆర్‌సిపి తలపెట్టిన సామాజిక సాధికార బస్సు యాత్ర జైత్ర యాత్రలా కొనసాగుతోంది. ఏడో రోజు బస్సు యాత్రలో భాగంగా జిల్లాలోని ధర్మవరంలో భారీ బహిరంగ సభ నిర్వహించారు. ధర్మవరం పట్టణంలోని పోలీస్‌స్టేషన్ నుంచి ఆర్డిఓ కార్యాలయం వరకు బస్సు యాత్ర సాగగా తహశీల్దార్ కార్యాలయం వద్ద బహిరంగ సభ ఏర్పాటు చేశారు. ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి ఆధ్వర్యంలో బస్సు యాత్ర జరగ్గా, ప్రజలు భారీ సంఖ్యలో హాజరై సంఘీభావం

మాట్లాడుతున్న మాజీ మంత్రి అనిల్ యాదవ్

తెలిపారు. అయితే సీఎం జగన్ పాలనలో బిసి, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీలకు జరిగిన మేలుతో పాటు, చేనేతలకు ప్రత్యేకంగా అందిన లబ్ది కూడా యాత్రలో చర్చగా మారింది. ఈ కార్యక్రమంలో డిప్యూటీ సీఎం అంజాద్‌బాషా, మంత్రులు పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, గుమ్మనూరు జయరాం, మాజీ మంత్రి అనీల్‌కుమార్ యాదవ్, ఎమ్మెల్యేలు శంకర్‌నారాయణ, డాక్టర్ సిద్దారెడ్డి, దుద్దుకుంట శ్రీధర్‌రెడ్డి, డాక్టర్ తిప్పేస్వామి, హిందూపురం ఎంపి గోరంట్ల మాధవ్ తదితరులు పాల్గొన్నారు. సభకు హాజరై ప్రజలను ఉద్దేశించి పలువురు వైఎస్ఆర్‌సిపి నేతలు ప్రసంగించారు.

మన రాష్ట్రంలో సుపరిపాలన జరగకుండా టిడిపి, జనసేన కుట్ర పన్నుతున్నాయి : మాజీ మంత్రి అనిల్ కుమార్ యాదవ్

సాధికార బస్సు యాత్రలో నల్ల జెండాలు ప్రదర్శించాలని పవ్వుగాడు (నారాలోకేష్) అంటున్నారు. గత ఐదు రోజులుగా చూస్తున్నా.. ఎవరైనా వస్తారని, అలా వస్తే తొక్కుకుంటూ వెళ్లాం అని మాజీ మంత్రి అనిల్‌కుమార్ యాదవ్ పేర్కొన్నారు. ఎస్సీ, ఎస్టీ, బిసి, మైనార్టీలకు అత్యధిక రాజకీయ ప్రాధాన్యత కల్పించిన ఘనత సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిదే అని మాజీ మంత్రి అనిల్‌కుమార్ యాదవ్ తెలిపారు. వెనుక బడిన వర్గాలకు నాలుగు రాజ్య సభ సీట్లు ఇచ్చిన ఘనత సీఎం జగన్‌దే అని అనిల్‌కుమార్ యాదవ్ అన్నారు. ఏపిలో సుపరిపాలన జరగకుండా టీడీపీ అధినేత నారా చంద్రబాబునాయుడు, జనసేన అధినేత పవన్‌కళ్యాణ్ కుట్రలు చేస్తున్నారని ఆయన ఆరోపించారు. జగన్‌ను మళ్లీ ముఖ్యమంత్రిని చేసుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్క ఎస్సీ, ఎస్టీ, బిసి, మైనార్టీ ప్రజలపై ఉంది అని చెప్పుకొచ్చారు. ఇక, 2024 ఎన్నికల్లో వైఎస్ఆర్‌సిపిని 175 స్థానాల్లో గెలిపించాలి, 2024 ఎన్నికల్లో వైసీపీ జెండా ఎగరేసి, టిడిపి జనసేన పార్టీలను బొంద పెట్టాలి అని మాజీ మంత్రి అనిల్‌కుమార్ యాదవ్ పిలుపునిచ్చారు.

ముస్లిం మైనార్టీల అభివృద్ధి కోసం సీఎం జగన్ చిత్తశుద్ధితో కృషి చేశారు : ఏపి డిప్యూటీ సీఎం అంజాద్ బాషా

సామాజిక న్యాయం సీఎం జగన్ వల్లే సాధ్యమని స్పష్టం చేసిన ఏపి డిప్యూటీ సీఎం అంజాద్‌బాషా, వెనుకబడిన వర్గాల ఉన్నత విద్య చదవాలనే మహానేత వైఎస్ఆర్ ఫీజు రీయెంబర్స్ మెంట్ పథకం తెచ్చారని, నా ఎస్సీ, నా ఎస్టీ, నా బిసి, నా మైనార్టీ అంటున్న ఏకైక ముఖ్యమంత్రి జగన్ మాత్రమే అని, ముస్లిం మైనార్టీల అభివృద్ధి కోసం సీఎం జగన్ చిత్తశుద్ధితో కృషి చేశారని నొక్కి చెప్పారు.

బిసి, ఎస్టీ, ఎస్టీ, మైనార్టీలకు జగనన్న వచ్చాకే నిజమైన స్వాతంత్ర్యం వచ్చింది : మంత్రి గుమ్మనూరు జయరామ్

మహిళలకు అన్ని విధాలా సాయం చేస్తున్న ఏకైక ము ఖ్యమంత్రి జగనన్నే అని మంత్రి గుమ్మనూరు జయరామ్ పేర్కొన్నారు. ప్రతి పథకం, మరీ ముఖ్యంగా ఇంటి స్థలాలు ఆడపడుచుల పేరునే ఇస్తున్నారని, అభివృద్ధి ఎక్కడా అని అడుగుతున్నవారు నిజంగా కళ్లుండి చూడలేని గుడ్డివారు మాత్రమే అని అన్నారు. ఈ రోజు ప్రతి బిసి, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ వర్గాల్లోని వారికి అధజకారపరవులిచ్చి, సామాజిక న్యాయమంటే ఇదీ అని చాటారిన వ్యక్తి జగనన్న అని కొనియాడారు.

నేను మీకు మంచి చేసి ఉంటేనే ఓటు వేయండని ధైర్యంగా చెప్పే నాయకుడు జగన్ మాత్రమే : ధర్మవరం ఎమ్మెల్యే కేతిరెడ్డి

75 సంవత్సరాల స్వతంత్ర్య భారతదేశంలో ఎస్సీ, ఎస్టీ, బిసి, మైనార్టీలకు అన్యాయం జరిగిందని ధర్మవరం ఎమ్మెల్యే కేతిరెడ్డి ఆ వేదన వ్యక్తం చేశారు. సమాజంలో 80 శాతం ఉన్న అణగారిన వర్గాలకు మేలు చేయాలన్న ఆలోచన సీఎం జగన్‌దే అని మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, కార్పోరేషన్, మున్సిపల్, స్థానిక సంస్థల పదవులన్నీ బడుగు బలహీన వర్గాలకే ఇచ్చారని ఉద్ఘాటించారు. సంక్షేమ పథకాలను డోర్‌డెలివరీ చేస్తున్న ఘనత జగన్ ప్రభుత్వానిదేనని కొనియాడారు. గత నాలుగున్నరేళ్లలో ధర్మవరం నియోజకవర్గంలోనే రూ.2500 కో ట్ల లబ్ది వచ్చే ఎన్నికల్లో సీఎం జగన్‌కు ప్రజలందరూ అండగా నిలవాలని ప్రజలను కోరారు. తెలుగుదేశం పార్టీ ఒక వర్గానికే మాత్రమే పరిమితం, కానీ వైయస్ఆర్‌సిపి ఎస్సీ, ఎస్టీ, బిసి, మైనార్టీల పార్టీ, పేదలకు అండగా నిలిచేది వైఎస్ఆర్‌సిపి ప్రభుత్వం మ ఆత్రమే, నేను మీకు మంచి చేసిఉంటేనే ఓటు వేయండి అని ధైర్యంగా చెప్పే నాయకుడు దేశరాజకీయాల్లో ఉన్నది ఒక్క జగన్ మాత్రమే అని ధర్మవరం ఎమ్మెల్యే కేతిరెడ్డి, పెనుకొండ ఎమ్మెల్యే శంకర్‌నారాయణ స్పష్టం చేశారు.

సభకు హాజరైన అశేష జనం

భద్రతా ఏర్పాట్లను పరిశీలించిన డిఐజి, ఎస్‌పి

భద్రతా ఏర్పాట్లను పరిశీలిస్తున్న డిఐజి, ఎస్‌పి,

పుట్టపర్తి, నవంబర్ 04, ప్రభాతవార్త

ఈ నెల 7వ తేదిన రాష్ట్ర ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్మోహన్ రెడ్డి పుట్టపర్తి పర్యటిస్తున్న నేపథ్యంలో అనంతపురంరేంజ్ డిఐజి ఆర్.ఎన్.అమ్మిరెడ్డి, జిల్లా ఎస్‌పి ఎస్.వి.మాధవ రెడ్డిలు శనివారం సాయంత్రం భద్రతా ఏర్పాట్లను పర్యవేక్షించారు. బహిరగం సభ జరిగే ప్రశాంతి గ్రామ్‌లోని వైజంక్షన్‌లో గల న బ్రాప్రాంగణాన్ని(ప్రైవేటు క్రీడామైదానం)ను, ఏయిర్‌పోర్టు నుండి సభా వేదిక వద్దకు ముఖ్యమంత్రి కాన్వాయ్ వచ్చే రహదారులు, సభాప్రాంగణంలో ఏర్పాట్లు, పార్కింగ్ సౌకర్యం, బారికెడ్లు తదితర వాటిపై పోలీసు అధికారులను డిఐజి అడిగి తెలుసుకున్నారు. ముఖ్యమంత్రి పర్యటనలో ఎలాంటి సమస్యలు తలెత్తకుండా పోలీసులు భద్రతా ఏర్పాట్లను ఎక్కడికక్కడే చేపడుతున్నచర్యలను ఎస్‌పి ఎస్.వి.మాధవ రెడ్డిని అడిగి తెలుసుకున్నారు. అలాగే ఈ సభావేదిక నందు విచ్చేసే ప్రజలకు సైతం ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అన్ని ముందస్తు భద్రతాచర్యలు, పార్కింగ్, కాన్వాయ్, సభాస్థలం, రూట్ బందోబస్తు, ట్రాఫిక్ క్రమ బద్ధీకరణ, డైవర్షన్స్ విధులునిర్వహించేందుకు ప్రత్యేక అధికారులు, సిబ్బంది తదితర మొదట ఏర్పాట్లను డిఐజి పరిశీలించారు. అలాగే ఏయిర్‌పోర్టు భద్రతాఏర్పాట్లను సైతం పరిశీలించారు. అనంతరం జిల్లా పోలీస్ కార్యాలయం నందు భత్రా ఏర్పాట్లపై పోలీసు అధికారులతో సమీక్షించారు. ఈ కార్యక్రమలో ఎస్‌పితో పాటు డిఎస్‌పి వాసుదేవన్, ఎస్‌బిసిఐ రవీంద్రారెడ్డి, సిఐలు కొండారెడ్డి, రాగిరి రామయ్య, ఆర్ఐలు టైటాస్, నారాయణ, ఎస్‌బి ఎస్ఐలు విష్ణు, ప్రదీప్‌కుమార్, వీరేష్, అధికారులు పాల్గొన్నారు.

నాడు మాటిచ్చాం.. నేడు నిలుపుకుంటున్నాం..

- అనంత నగర రూపురేఖలు మారుస్తున్నాం.. - అర్బన్ ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి

అనంతపురం సిటీ, నవంబర్ 4 ప్రభాతవార్త

గత ఎన్నికల సమయంలో నగరంలోని రోడ్లు, డ్రైనేజీల సమస్యలు పరిష్కరిస్తామని ఇచ్చిన మాటను నిలుపుకుంటూ నాలుగున్నరేళ్ల పాలనలో రూ.800 కోట్లతో నగరంలో అభివృద్ధి పనులు చేపట్టామని అర్బన్ ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి పేర్కొన్నారు. నగరంలోని 21వ డివిజన్ పరిధిలో రూ.24 లక్షల వ్యయంతో చేపడుతున్న రోడ్డు నిర్మాణానికి అర్బన్ ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి చేతులు మీదుగా శనివారం పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. గత ఎన్నికల సమయంలో తాము ప్రచారానికి వెళ్తే నగరంలో ఎక్కడ చూసినా గుంతలమయంగా ఉండేవని, ప్రజలు కూడా తమ ఇళ్ల ముందు రోడ్ల గుంతలు పూడిస్తే చాలని తన దృష్టికి తీసుకొచ్చారన్నారు. అధికారంలోకి రాగానే రోడ్ల అభివృద్ధి చేపడుతామని ప్రజలకు మాట ఇచ్చామని, ప్రజలు కూడా తమ మాటను విశ్వసించి తమకు అధికారం ఇచ్చారన్నారు. ప్రజా న మ్మకాన్ని వమ్ము చేయకుండా నగరంలోని ప్రతి డివిజన్‌లో ఒకటిన్నర కో ట్ల నుంచి రెండున్నర కోట్ల వరకు నిధులు వెచ్చించి అనంతపురం నగర రూపురేఖలు మారేలా అంతర్గత రోడ్లను, డ్రైనేజీలను ఏర్పాటు చేశామన్నారు. ప్రధాన రహదారులను కూడా అభివృద్ధి చేసి నేడు నగరంలో ఎక్కడకు వెళ్లినా అభివృద్ధి కనిపించేలా కృషి చేశామన్నారు. పేదలు నివశించే ప్రాంతాలపై గత పాలకులు పూర్తిగా విస్మరిస్తే తాము చిన్న చిన్న సందుల్లో కూడా రోడ్లు, డ్రైనేజీలను ఏర్పాటు చేశామన్నారు. గత పాలకుల మాదిరి మాటలతో కాకుండా చేతల్లో అభివృద్ధిని చూపించామని ఎమ్మెల్యే స్పష్టం చేశారు. కార్యక్రమంలో నగర మేయర్ వసీం, డిప్యూటీ మేయర్లు వాసంతి సాహిత్య, కొగటం విజయభాస్కర్‌రెడ్డి, కార్పోరేటర్లు సాకే చంద్రలేఖ, లీలావతి, సైఫుల్లా బేగ్, బాబా ఫకృద్దీన్, లావణ్య, మార్కెట్‌యార్డు చైర్మన్ ఫయాజ్, ఎస్సీ సెల్ నగరాధ్యక్షులు సాకే కుళ్లాయి స్వామి, నాయకులు చిన్నా, శోభన్ పాల్గొన్నారు.

రోడ్డు పనులు ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే అనంత

02ATP27_02ATP27.qxd 04-11-2023 PM 10:34 Page 1

సి.ఎం. నినాదాన్ని నిజం చేద్దాం...కన్వీనర్

డి.హిరేహాళ్ అక్టోబరు 4 ప్రభాతవార్త



సమావేశంలో మాట్లాడుతున్న వన్నూరుస్వామి

సమావేశంకు హాజరైన వైకాపా శ్రేణులు

రాష్ట్ర ముఖ్య మంత్రి జగన్‌మోహన్‌రెడ్డి అన్ని రకాల పార్టీ సమావేశాలో చెబుతున్న వై నాట్ 175 నినాదాన్ని నిజం చేసేందుకు వైకాపా శ్రేణులు పనిచేయాలని మండల వైకాపా కన్వీనర్ వన్నూరుస్వామి పిలుపునిచ్చారు. శనివారం మండల కేంద్రంలోని మండల ప్రజా పరిషత్ కార్యాలయంలోని ఎంపీపీ కార్యాలయంలో కన్వీనర్ మార్కెట్ యార్డ్ ఛైర్మెన్ బోజరాజునాయక్, వైకాపా నాయకులు, సర్పంచిలు, ఎంపీటీసీలతో సమావేశం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్‌కు జగన్‌మోహన్‌రెడ్డి తిరిగి సి.ఎం. ఎందుకావలి అన్న అంశంపై సమావేశం ఏర్పాటుచేసి ప్రతి గడపకు వెళ్ళి సాదించిన విజయాలను ప్రజలకు వివరించాలని పార్టీ శ్రేణులకు దిశ, నిర్దేశం చేశారు. 53 నెలల వైకాపా పాలనలో ప్రజలకు సి.ఎం. చేసిన మంచిని ప్రజలకు రాతపూర్వకంగా వివరించేందుకు వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమాన్ని వైసీపీ నిర్వహించనుందని ఇందులో పాల్గొని ప్రజలను చైతన్యవంతులను చేయాలన్నారు. మండల పరిధిలో మొదటి విడతలో సూచించినవిదంగా సచివాలయాల పరిధిలోని గ్రామాలలో మండల వైకాపా శ్రేణులు సందర్శించి మన ప్రభుత్వం అధికారం చేపట్టిన అనంతరం ప్రజలకు అందించిన సంక్షేమ పథకాలు, రాష్ట్రాన్ని అభివృద్ధి వైపు నడిపిస్తున్న విదానం తదితర అంశాలను ప్రజలకు వివరిస్తు ఒక రోజు రాత్రి అదే గ్రామంలో నాయకులు, కార్యకర్తలు బసచేయాలని ఆయన పార్టీ శ్రేణులకు తెలిపారు. ఈ సమావేశంలో సర్పంచిలు, ఎంపీటీసీలు, వైకాపా నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

రాజ్యాంగానికి విరుద్ధం...వైకాపా నాయకులు

డి.హిరేహాళ్ అక్టోబర్ 4 ప్రభాతవార్త

డి.టి.కి వినతిపత్రం ఇస్తున్న వైకాపా నాయకులు

తెలుగు దేశం అధ్యక్షుడు, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు రాజ్యాంగానికి వ్యతిరేకంగా వ్యవహరిస్తున్నారని ఆయనపై భారత ప్రధాన న్యాయమూర్తి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని వైకాపా నాయకులు డిప్యూటి తహశిల్దారు బసవకుమార్‌కు వినతి పత్రం ఇచ్చారు. శనివారం డి.హిరేహాళ్ మండల కేంద్రంలో రెవెన్యూ కార్యాలయం వద్ద మండల వైకాపా కన్వీనర్ వన్నూరుస్వామి రాయద్గం మార్కెట్‌యార్డ్ ఛైర్మెన్ బోజరాజునాయక్ ఇతర వైకాపా నాయకులు, సర్పంచిలు, ఎంపీటీసీలతో కలసి డి.టి.కి వినతి పత్రం సమర్పించారు. సిబిఎన్ అనేక కేసులలో నిందితుడిగా ఉంటూ కోర్టు స్టే ఆర్డర్లను తెప్పించుకుని రాజ్యాంగానికి విరుద్దంగా వ్యవహరిస్తు ఆ స్టే ఆర్డర్లను వెనక్కి తీసుకుని ఆయన కేసుల మీద భారత ప్రధాన న్యాయమూర్తి పునహ్ సమీక్షించాలని వారు వినతి పత్రంలో కోరారు. తాము అందించిన ఈ వినతి పత్రం భారత ప్రధాన న్యాయమూర్తికి సమర్పించే విదంగా కృషి చేయాలని వారు వినతిపత్రంలో పేర్కొన్నారు. నారా చంద్రబాబునాయుడిపై పెండింగులో ఉన్న అన్ని క్రిమినల్ కేసులలో ప్రొసీడింగ్స్, ట్రయల్ తో ఈ దేశంలోని ప్రజలకు, ప్రతి పౌరుడికి న్యాయస్థానాలపై నమ్మకం కలిగేలా హామీ ఇవ్వాలని వినతిలో తెలిపారు. అప్పుడే న్యాయస్థానాలు భారత రాజ్యాంగం ద్వారా దేశాన్ని సమానంగా చూస్తారన్న నమ్మకం, విశ్వాసం ఏర్పడుతుందని ఆనమ్మకంతోనే తాము ఈ వినతి పత్రం ఇస్తున్నామని వారు వినతి పత్రంలో పేర్కొన్నారు. ఇందులో జిల్లా వైకాపా ఉపాధ్యక్షులు రాళ్ళ తిమ్మారెడ్డి, మండలఉపాధ్యక్షులు బళ్ళారిలింగయ్య, సర్పంచిలు శ్రీనివాసులు రెడ్డి, మల్లికార్జున, కె.పరమేశ్వర్, రుద్రేష్, ఉప సర్పంచి కరిడి మల్లికార్జున, కె.హనుమంతరెడ్డి, ఎంపీటీసీలు సివలింగప్ప, విద్యా కమిటీ ఛైర్మెన్ తొండ వెంకటేశులు, యాదవ సంఘం అధ్యక్షులు సురేష్‌యాదవ్, ఆ పార్టీ నాయకులు సింగాడి జగదీష్, పులకుర్తి చంద్రశేఖర్, పెద్ద ఆంజనేయులు, వన్నూరుస్వామి, ఎరిస్వామి, అంగడి గోవిందు, సింగాడి మంజునాథ, గన్నిగౌడు, ఖాశీంపీర, ఇమ్రాన్‌ఖాన్, ఆనందు మల్లప్ప, నరసింహులు, శివకుమార్, శివారెడ్డి, గౌసిద్ద, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

ఎస్‌విజిఎం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో న్యాయ విజ్ఞాన సదస్సు

కళ్యాణదుర్గం టౌన్, నవంబర్ 4 ప్రభాతవార్త

న్యాయ విజ్ఞాన సదస్సులో మాట్లాడుతున్న జూనియర్ సివిల్ జడ్జి సుహాన్

జాతీయ సేవా పథకం, రాజనీతి శాస్త్ర విభాగం, కళ్యాణదుర్గం న్యాయ సేవాధికారి సంస్థ అధికారంలో విద్యార్థులకు హక్కులు, బాధ్యతలు, ప్రస్తుతం అమలవుతున్న చట్టాలపై అవగాహన కల్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా కళ్యాణదుర్గం న్యాయ సేవా సమితి ఛైర్మన్, జూనియర్ సివిల్ జడ్జి సుహాన్, మాట్లాడుతూ.. ప్రతి ఒక్క విద్యార్థి సోషల్ ఇంజినీర్, ప్రస్తుత సమాజంలో హక్కులను భంగం కల్పించే సందర్భంలో న్యాయాన్ని ఏ విధంగా పొందాలి, ఆ పొందే న్యాయం, చట్టం రాజ్యాంగానికి లోబడి ఉండాలి. న్యాయ స్థానం ఇస్తుంది. విద్యార్థులు చురుకైన పాత్రను పోషించాలి అని తెలియజేశారు. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ జయారిమరెడ్డి మాట్లాడుతూ.. నేటి విద్యార్థులే రేపటి పౌరులు సమాజంలో జరిగే అన్యాయాలను, జరిగే బాధితులకు సలహాలు సూచనలు ఇస్తూ ప్రజల్లో చట్టాల పట్ల అవగాహన కల్పించాలి అని తెలిపారు. బారా అసోషియేషన్ ప్రెసిడెంట్ దేవేందర్ విద్యార్థులు ప్రతి ఒక్కరూ రాజ్యాంగం పట్ల అందులో ఉన్న హక్కులు, క్షుణ్ణంగా తెలుసుకుని చట్టాలను అవగాహన చేసుకుని పౌరులు అన్యాయానికి గురి కాకుండా ప్రజలు మేల్కొల్పాలి అని అన్నారు. రాజనీతి శాస్త్ర అధ్యాపకుడు డాక్టర్ టిఎస్ శ్యాం ప్రసాద్ మాట్లాడుతూ.. విద్యార్థులు హక్కులే కాకుండా విధులను కూడా నిర్వర్తించాలి అని తెలిపారు. అర్థశాస్త్ర అధ్యాపకుడు, జాతీయ సేవా పథకం అధికారి డాక్టర్ కొనంకి శ్రీధర్ మాట్లాడుతూ.. విద్యార్థులు ప్రస్తుతం విద్యార్థులకు సమాచార హక్కు చట్టం, ఫోక్సో చట్టం వంటి అంశాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో న్యాయ వాదులు దాదాఖలందర్, ఓబుళపతి, సుధా, వైస్ ప్రిన్సిపాల్ శేసయ్య, అధ్యాపకులు పరమేష్, లక్ష్మినారాయణ, గురు మోహన్ విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

కార్యక్రమానికి హాజరైన విద్యార్థులు

జూదరులు అరెస్టు

అగళి, నవంబర్ 4 ప్రభాతవార్త

మండలపరిధిలోని గాయత్రి కాలనీ సమీపంలో పేకాట జూదం ఆడుతున్న ముగ్గురుని అరెస్టు చేసి వారి నుంచి 2వేల నగదును స్వాధీనం చేసుకున్నట్లు ఎస్సై లావణ్య తెలిపారు. అగళి మండలానికి దూరంలో ఉన్న గాయత్రి కాలనీ సమీపంలో జూదం ఆడుతున్నట్లు సమాచారం రావడంతో జూదరులపై దాడి చేసి పట్టుకున్నట్లు తెలిపారు.

మంత్రికి స్వాగతం పలికిన నాయకులు

హిందూపురం, నవంబర్ 4 ప్రభాతవార్త

మంత్రి పెద్దిరెడ్డికి స్వాగతం పలుకుతున్న వేణుగోపాల్‌రెడ్డి

రాష్ట్ర మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డికి బాగేపల్లి టోల్‌గేట్ వద్ద శనివారం హిందూపురం వైసిపి సీనియర్ నాయకులు కొండూరు వేణుగోపాల్‌రెడ్డి, చిలమత్తూరు ఎంపిపి పురుషోత్తంరెడ్డి, తదితరులు స్వాగతం పలికారు. ఈ నెల 7వతేదీన ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పుట్టపర్తి పర్యటనకు రానుండడంతో ఏర్పాట్లను పరిశీలించేందుకు వస్తున్న మంత్రికి వైసిపి నాయకులు స్వాగతం పలికారు.

సిసి రోడ్డు నిర్మాణానికి భూమిపూజ

హిందూపురం టౌన్, నవంబర్ 4 ప్రభాతవార్త



భూమిపూజ నిర్వహిస్తున్న దీపికా, నాయకులు

హిందూపురం మున్సిపాలిటీ పరిధిలోని 10వవార్డు నానెప్పనగర్‌లో దాదాపు 35 లక్షల రూపాయల వ్యయంతో నిర్మిస్తున్న సిసి రోడ్డు పనులకు శనివారం హిందూపురం వైసిపి నియోజకవర్గం సమన్వయకర్త దీపికావేణు భూమిపూజ చేశారు. ఈ సందర్భంగా రోడ్డు నిర్మాణ పనులు త్వరితగతిన పూర్తి చేయాలని ఆమె సూచించారు. ఈ కార్యక్రమంలో వైసిపి మాజీ సమన్వయకర్త కొండూరు వేణుగోపాల్‌రెడ్డి, మున్సిపల్‌చైర్‌పర్సన్ ఇంద్రజ, వైస్‌చైర్మన్ బలరామిరెడ్డి, స్థానిక కౌన్సిలర్ పార్వతి నాగరాజు, పట్టణ బి-బ్లాక్ కన్వీనర్ నరేష్, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

బస్సుయాత్రలో పాల్గొన్న దీపికావేణు

హిందూపురం, నవంబర్ 4 ప్రభాతవార్త



మంత్రులతో దీపికావేణు

సామాజిక సాధికారత బస్సుయాత్ర శనివారం ధర్మ వరంలో జరిగిం ది. ఈ బస్సు యాత్రలో మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రా రెడ్డి, గుమ్మనూరు జయరాం, తదితరులతో పాటు హిందూపురం వైసిపి నియోజకవర్గం సమన్వయకర్త దీపికావేణు పాల్గొన్నారు.

ఘనంగా ప్రాకారోత్సవం

హిందూపురం టౌన్, నవంబర్ 4 ప్రభాతవార్త

పట్టణంలోని శ్రీపేటా వెంకటరమణస్వామి ఆలయంలో శనివారం ప్రాకారోత్సవాన్ని వైభవంగా నిర్వహించారు. తొలుత స్వామివారికి అభిషేకాలు నిర్వహించి ప్రత్యేక పుష్పాలతో అలంకరించి పూజలు నిర్వహించారు. ఆలయం చుట్టూ పల్లకిలో శ్రీదేవి, భూదేవి సమేత స్వామివారి ప్రాకారోత్సవాన్ని నిర్వహించారు. పూజా కార్యక్రమాల్లో పెద్దఎత్తున భక్తులు పాల్గొన్నారు.

ప్రత్యేక ఓటరునమోదు కార్యక్రమం ప్రారంభం

లేపాక్షి, నవంబర్ 4 ప్రభాతవార్త

కార్యక్రమం నిర్వహిస్తున్న దృశ్యం

ప్రత్యేక ఓటరు నమోదు కార్యక్రమం మండలంలోని ఆయా గ్రామ పంచాయతీ కేంద్రాల్లో శనివారం జరిగింది. ఆయా పంచాయతీల్లోని విఆర్‌ఒలు ఓటరు నమోదు కార్య క్రమాన్ని పరిశీలించారు. ఈసందర్భంగా ఓటరు జాబితాలోలేనివారిపేర్లను నమోదు చేసేందుకు సిబ్బందికి సూచనలు, సలహాలు అందచేశారు. అదేవిధంగా ఆదివారం కూడా ప్రత్యేక ఓటరు నమోదు కార్యక్రమం నిర్వహిస్తున్నామని ఆయా పంచాయతీల విఆర్‌ఒలు తెలిపారు. 18 సంవత్సరాలు నిండిన యువతీ, యువకులు తమ పేర్లను ఓటరు నమోదు జాబితాలో చేరేసేవిధంగా చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు.

108 అంబులెన్స్‌లో ప్రసవం

లేపాక్షి, నవంబర్ 4 ప్రభాతవార్త

మండలంలోని మైదుగోళం గ్రామంలో గర్భవతికి నొప్పులు రావడంతో స్థానికంగా ఉన్న ఆశావర్కర్ 108కు సమాచారం ఇవ్వగా 108 సిబ్బంది వెంటనే స్పందించి గ్రామానికి చేరుకుని గర్భవతిని ఆసుపత్రికి తరలిస్తుండగా మార్గమధ్యంలోనే పురిటినొప్పులు ఎక్కువ కావడంతో సిబ్బంది ఈఎంటి అమర్నాథ్ అంబులెన్స్‌లోనే ప్రసవంచేశారు. పండంటి బిడ్డను ప్రసవించడం జరిగింది. విషయ ం తెలుసుకున్న గ్రామస్తులు 108 సిబ్బందికి కృతజ్ఞతలు తెలిపారు. ఈకార్యక్రమంలో ఈఎంటి అమర్నాథ్, పైలెట్‌నటేష్ పాల్గొన్నారు.

నా కుమారుడిని ఆదుకోండి..

- చికిత్స కోసం తండ్రి వేడుకోలు

హిందూపురం టౌన్, నవబర్ 4 ప్రభాతవార్త

ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న మోహన్‌కృష్ణ

నా కుమారున్ని ఆదుకోవాలంటూ ఓ తండ్రి కుమారుడి చికిత్స కోసం వేడుకుంటున్నాడు. హిందూపురం రూరల్ కొటిపి గ్రామానికి చెందిన గంగప్ప ఆటో నడుపుకుంటూ జీవనం సాగించేవాడు. ఈక్రమంలో కుమారుడు రాజమోహన్‌కృష్ణ జూలై 2వతేదీన పరీక్షలు ముగించుకుని ద్విచక్ర వాహనంపై ఇంటికివస్తుండగా ద్విచక్ర వాహనం అదుపుతప్పి పడిపోయాడు. తీవ్రంగా గాయపడిన మోహన్‌కృష్ణను బెంగుళూరులోని మణిపాల్ ఆసుపత్రికి తరలించగా చికిత్స కోసం 60 లక్షలు ఖర్చు అవుతుందని ఆసుపత్రి వైద్యులు తెలిపినట్లు బాధితుని తండ్రి తెలిపాడు. దీంతో తనకున్న ఆస్తులు, బంగారం విక్రయించి ఇప్పటి వరకు 46 లక్షలు చెల్లించానని వైద్య ఖర్చుల కోసం ఇంకా 14 లక్షలు కావాలని అంతేకాకుండా కుటుంబసమస్యలు తట్టుకోలేక తన భార్య జయలక్ష్మి కూడా మరణించిందని ఇదే విషయంపై సామాజిక సేవాకర్త హర్షసాయిని కలిసి తమ కష్టాలను వివరించాలని విశాఖపట్టణంకు వెళ్లడం జరిగిందని అప్పుడు హర్షసాయి అక్కడ లేదని చెప్పడంతో వెనుతిరిగి వచ్చామన్నారు. చేతికి వచ్చిన కొడుకు చావుబ్రతుకుల మధ్య పోరాడుతున్నాడని, ఆర్థికసాయం అందించి ఆదుకోవాలని ఆ తండ్రి దాతలను అర్థిస్తున్నాడు. సహాయం చేయాలనుకున్న వారు గాయపడ్డ సోదరుడి అకౌంట్ నెంబర్ 614031931, ఐఎఫ్‌ఎస్‌సి కోడ్ : ఐడిఐబి 000హెచ్055కు పంపాలని కోరుతున్నాడు.

ఘనంగా వాల్మీకి జయంతి వేడుకలు.. విగ్రహ ప్రతిష్ట

బెలుగుప్ప, నవంబర్ 4 ప్రభాతవార్త



విగ్రహప్రతిష్టను ప్రారంభిస్తున్న వాల్మీకులు

మండల పరిధిలోని సీర్పి గ్రామంలో వాల్మీకులు ఐక్యమత్యంతో శనివారం రోజు ఘనంగా వాల్మీకి మహర్షి విగ్రహ ప్రతిష్టను ప్రారంభించారు. ఈ విగ్రహప్రతిష్టకు జిల్లా నలుమూలల నుంచి వాల్మీకులు

సభలో మాట్లాడుతున్న వాల్మీకులు

పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సభకు సీర్పి గ్రామ వాల్మీకులు 65 సంవత్సరాల తర్వాత వాల్మీకి విగ్రహాన్ని ఏర్పాటు చేసినందుకు వాల్మీకులందరూ ఎంతో సంతోషం వ్యక్తం చేశారు. అందులో భాగంగా వాల్మీకులు మహా సభలో వాల్మీకుల నాయకులు మాట్లాడుతూ.. వాల్మీకులకు ఎస్టీ జాబితాలోకి చేర్చాలని 30 సంవత్సరాల నుంచి ప్రభుత్వాలు ఎస్టీ జాబితాలో మార్చుతామని చెబుతున్నారే తప్పా మార్చడం లేదని, వాల్మీకి ప్రజలకు తెలియజేశారు. ప్రతి వాల్మీకి అధిక సంఖ్యలో విద్యను అభ్యసించి ఉద్యోగాల్లో స్థిరపడినప్పుడు ఏదో ఒక రోజు ఎస్టీ జాబితాలో చేరుస్తారని తెలిపారు. ఆనాడు నీలం సంజీవరెడ్డి వల్ల ఎస్టీ జాబితాను కోల్పోయామని రాజకీయాల్లో కూడా అట్టడుగు స్థాయిలో ఉన్నామన్నారు. అనంతరం ఎరిస్వామి టీచర్ మాట్లాడుతూ.. వాల్మీకి మహర్షి ఏ విధంగా మహర్షిగా మారాడని, వాల్మీకులకు ఆయన పుట్టు పూర్వత్రాలు అన్ని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో విగ్రహ దాత అమరావతి హోటల్ ముత్యాలప్ప రామాంజినేయులు, మచ్చన్న, వెంకటేషులు, తిప్పేస్వామి, ధనుంజయ, డిఎన్ మూర్తి, దొనతిమ్మరాయుడు, వన్నూరుస్వామి, శ్రీకాంత్, కృష్ణ, కుళ్లాయిస్వామి, ఈరన్న, పాతప్ప తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

పోలింగ్ నమోదు బూతులను పర్యవేక్షించిన ఆర్‌డిఓ

- నేడు ఓటరు నమోదు కార్యక్రమం నిర్వహణలో ఓటర్లు సద్వినియోగం చేసుకోండి

బిఎల్‌ఓల పనితీరుపై వారు ఓటు నమోదు రికార్డులను తనిఖీ చేస్తున్న ఆర్‌డిఓ శ్రీనివాసులురెడ్డి తదితరులు

గుంతకల్లు, నవంబర్ 04 ప్రభాతవార్త

పట్టణంలోని పలు పోలింగ్ నమోదు బూతులను గుంతకల్లు రెవెన్యూ డివిజనల్ అధికారి ఓటరు నమోదు అధికారి వి.శ్రీనివాసులురెడ్డి పర్యవేక్షించారు. శనివారం ఆయన తనతో పాటు ఎన్నికల డిప్యూటీ తహశీల్దార్ బి.రాము సహచర బృందంచే ఓటరు నమోదు ప్రక్రియలో బిఎల్‌ఓల పనితీరు పట్ల క్షుణ్ణంగా పరిశీలిస్తూ రికార్డులను తనిఖీలు నిర్వహించి వారికి పలు సూచనలతో అవగాహన కల్పించారు. ఈక్రమంలో ఆయన తెలిపిన వివరాల మేరకు... ఓటరు నమోదు ప్రక్రియ ఆదివారం కూడా ఆయా బూతులలో సిబ్బంది విదుల నిర్వహణ ఉంటుందని, అర్హులైన యువత ప్రతి ఒక్కరూ తమ ఓటు హక్కును నమోదుకు సహకరిస్తూ ఈ అవకాశంను సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు.

క్లాప్ డ్రైవర్లు వేతనాలు చెల్లింపులో జాప్యం వద్దు...

- నెలసరి ప్రభుత్వ నిర్ణీత వేతనాలు సక్రమంగా అందించడం ముద్దు...
- సామూహిక ధీక్షలు చేపట్టిన క్లాప్ ఆటోడ్రైవర్లు

క్లాప్ డ్రైవర్లు చేపట్టిన సామూహిక ధీక్షలకు మద్దతునిస్తున్న ఎఐటియుసి, సిపిఐ పార్టీ శ్రేణులు

గుంతకల్లు, నవంబర్ 04 ప్రభాతవార్త

ఇంటింటా ఆటోల ద్వారా చెత్త సేకరణ విధుల నిర్వహణలో తమ వేతనాల చెల్లింపులో జరుగుతున్న 5మాసాల జాప్యంపై క్లాప్ ఆటోడ్రైవర్లు సామూహిక ధీక్షలకు శ్రీకారంచుట్టారు. శనివారం స్థానిక మున్సిపల్ కార్యాలయం సమీపంలో ఎఐటియుసి అనుబంధమైన క్లాప్ ఆటోడ్రైవర్స్, వర్కర్స్ యూనియన్ శ్రేణులు మాతయ్య, చిన్నా, సాయిలతో పాటు 23మంది డ్రైవర్లు సామూహిక ధీక్షలను చేపట్టగా స్థానిక సిపిఐ పార్టీ, ఎఐటియుసి శ్రేణులు సంఘీభావం ప్రకటించారు. ఈ సందర్భంగా ఆయా శ్రేణులు మాట్లాడుతూ గత 5మాసాలుగా నెలసరి వేతనాలు చెల్లించడంలో సదరు రెడ్డి ఏజెన్సీ నిర్లక్ష్యం చేస్తుండటంతో వారు కుటుంబ పోషణలో రుణగ్రస్తులుగా వారి కుటుంబ ఆర్థిక ఇబ్బందుల సమస్యలతో సతమతమౌతున్నా పట్టించుకునే నాథులైన అధికారులు, పాలకులు కరువయ్యారని ఆవేదన వ్యక్తం చేశారు. సదరు విషయంలో ప్రభుత్వ, అధికారుల పాలనా యంత్రాంగం చొరవ చూపుతూ వారి విధులకు గాను ప్రభుత్వం నిర్ణయించిన రూ.18,500ల నెలసరి వేతనాల చెల్లింపులలో సదరు కాంట్రాక్ట్ నిర్వాహకుడు చేతివాటంగా కేవలం రూ.10వేలను మాత్రమే చెల్లిస్తూ కోతలు వేస్తున్నారన్నారు. వారి న్యాయమైన వేతనాల చెల్లింపుల్లో కోతలు చేస్తున్న తీరుపై న్యాయ విచారణ చేపట్టి సదరు ఎజెన్సీ పై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నామన్నారు. ఈక్రమంలోనే తమకు ప్రభుత్వం పరంగా పి.ఎఫ్.,ఇఎస్ఐ సౌకర్యంతో పాటు ఉద్యోగభద్రత కల్పించాలని, ఎపిసిఓఎస్ ద్వారా వేతనాల చెల్లింపులు జరిపించాలని, పండుగ, వారాంతపు సెలవులు ఇవ్వాలని, నెలసరి వేతనాలు సక్రమంగా అందేలా చర్యలు తీసుకుని ఆదుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎఐటియుసి శ్రేణులు మహేష్, సురేష్, మల్లయ్య, ప్రసాద్, నరసయ్యలతో పాటు సిపిఐ పార్టీ శ్రేణులు గోపినాథ్, ఎస్ఎండి గౌస్, దేవేంద్ర, కుళ్లాయప్ప, పుల్లయ్య తదితరులు మద్దతునిస్తూ పాల్గొన్నారు.

సెబ్ అధికారుల దాడులు

పుట్టపర్తి, నవంబర్ 04, ప్రభాతవార్త

ఇసుకట్రాక్టర్‌ను సీజ్‌చేసిన దృశ్యం

అక్రమ మద్యంనుచూపుతున్న సెబ్ అధికారులు

శ్రీసత్యసాయిజిల్లా ఎస్‌పి ఎస్.వి. మాధవరెడ్డి ఆదేశాల మేరకు సెబ్ అధికారులు ఇసుక అక్రమ రవాణ, అక్రమ మద్యంరవాణపై దాడులు ముమ్మరం చేశారు. తనకల్లు స్టేషన్ పరిధిలో అడ్డగోలుగా సాగుతున్న ఇసుక అక్రమ రవాణపై ఖచ్చితమైన సమాచారంతో తెల్లవారు జామున ఒక ఇసుక ట్రాక్టర్‌ను సీజ్ చేసి ఉద్దాయిని అదుపులోకి తీసుకొని 4 టన్నుల ఇసుకను తనకల్లు పోలీసులకు సెబ్ అధికారులు అప్పగించారు. జిల్లా టాస్క్‌ఫోర్స్, పుట్టపర్తి వారు దాడులు నిర్వహించి పుట్టపర్తి సెబ్ స్టేషన్ పరిధిలో రెండు ఎన్‌డిపిఎల్‌కేసులు నమోదు చేసి ఇద్దరు ముద్దాయిలను అదుపులోకి తీసుకోవడంతో పాటు వారి వద్ద నుండి 67 కర్ణాటక మద్యం పాకెట్లను స్వాధీనం చేసుకున్నారు. ముదిగుబ్బ మండలం గుడ్డంపల్లి తాండాలో 70 లీటర్ల బెల్లపు ఊటను, కదిరి మండలం బత్తలపల్లి తాండాలో 150 లీటర్ల బెల్లపుఊటను ధ్వంసం చేసినట్లు అధికార వర్గాలు తెలియజేశాయి.

ఎన్‌సిఎస్‌సి రాష్ట్ర ప్రాజెక్టులకు ఎంపిక

కొత్తచెరువు, నవంబర్ 04, ప్రభాతవార్త

సైన్స్ కాంగ్రెస్‌లో మాట్లాడుతున్న వక్తలు,

శ్రీసత్యసాయి జిల్లా కొత్తచెరువు జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల జిల్లా స్థాయి 31వ బాలల జాతీయ సైన్స్ కాంగ్రెస్ శాస్త్రీయ ప్రాజెక్టు పోటీలు శనివారం కేంద్ర శాస్త్ర సాంకేతికసమాచార మండలి మరియు ఆంధ్రప్రదేశ్ శాస్త్ర సాంకేతిక సమాచార మండలి ఆధ్వర్యంలో నిర్వహించినట్లు డిఇఓ యు.మీనాక్షి తెలియజేశారు. ఈ పోటీలలో జిల్లాలోనిఅన్ని యాజమాన్యపాఠశాలల నుండి బాలశాస్త్రవేత్తలు 107 నూతన పరిశోధనాత్మక ప్రాజెక్టులను ప్రదర్శించడం జరిగిందన్నారు. ఇందులో అత్యుత్తమ ప్రతిభ కనబరచిన 7 ప్రాజెక్టులను రాష్ట్రస్థాయిలో జరిగే జాతీయ సైన్స్ కాంగ్రెస పోటీలకు ఎంపిక చేయడం జరిగిందన్నారు. వాటిలో అగళి మండలం ఎపి మోడల్ స్కూల్ విద్యార్థి పి.యశ్వంత్, హిందూపురం డివిడిబిఎస్ చిన్మయ విద్యాలయం నుండి బి.విష్ణుసహస్ర, గంగేడు కుంట జడ్పిహెచ్ఎస్ విద్యార్థి పి.హర్షవర్ధన్, బుల్లసముద్రం జడ్పిహెచ్ఎస్ నుండి మహమ్మద్ అనాజ్, ఉప్పలపాడు జడ్పిహెచ్ఎస్ విద్యార్థి పి.ప్రవళిక, ధనాపురం జడ్పిహెచ్ఎస్ విద్యార్థిని ఎల్.మంజుల, బండ్లపల్లి జడ్పిఉన్నత పాఠవాల విద్యార్థిని కె.పరిమళ విజేతగా నిలిచారన్నారు. రాష్ట్ర స్థాయికి ఎంపికైన విద్యార్థులను డిఇఓ భవిష్యత్తులో మంచి శాస్త్రవేత్తలుగా ఎదగాలని ఆకాక్షించారు. ఈ ప్రాజెక్టుల తయారీకి సహకరించిన ఉపాధ్యాయులను ఆమె అభినందించారు. ఈ కార్యక్రమంలో జిల్లా సైన్స్ కాంగ్రెస్ వెంకటరమణ, జిల్లా కోర్డినేటర్ వెంకటస్వామి, జిల్లా అకాడమీకో ఆర్డినేటర్ శ్రీనివాసరావు, రీసోర్స్ పర్సన్ విశ్వనాథ్, మల్లికార్జున, నాగరాజు, వెంకటేష్, ప్రభాకర్ పాల్గొన్నారు.

నారాయణ పాఠశాలపై చర్యలు తీసుకోండి

- ఎఐఎస్‌బి డిమాండ్

కొత్తచెరువు, నవంబర్ 04, ప్రభాతవార్త

నారాయణ పాఠశాల ఎదుట ధర్నాచేస్తున్న ఎఐఎస్‌బి నాయకులు

అధిక ఫీజులు వసూళ్ళు చేస్తూ నారాయణ ఇ టెన్నో పాఠశాల యాజమాన్యం పిల్లల తల్లిదండ్రు లను క్షోభకు గురి చేస్తున్నదని, వెంటనే ఆ పాఠశాలపై చర్యలు తీసుకోవాని ఎఐఎస్‌బి నాయకులు డిమాండ్ చేశారు. ఈ మేరకు శనివారం ఆ పాఠశాల ఎదుట ధర్నా నిర్వహించి నిరసన వ్యక్తం చేయడంతోపాటు జిల్లావిద్యాశాఖ అధికారి యు.మీనాక్షికి వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, బస్సు ఫీజులు, రెన్యువల్ ఫీజులు, పాఠ్యపుస్తకాలు, నోటుపుస్తకాలు తదితర వాటినిఅధిక ధరలకు విక్రయించడంతోపాటు ఫీజులు వెంటనేచెల్లించాలంటూ విద్యార్థుల తల్లిదండ్రులకుమానసిక క్షోభకు గురి చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కావున ఈ పాఠశాలను ఉన్నతాధికారులు పర్యవేక్షించి చట్టపరమైనచర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పిడిఎస్‌యు దక్షిణ జిల్లా కార్యదర్శి నిరంజన్, ఉపాధ్యక్షులు సాయినాథ రెడ్డి, ఎఐఎస్‌బిజిల్లా ప్రధాన కార్యదర్శి పోతులయ్య, జిల్లా అధ్యక్షులు జగదీష్, ఎఐఎస్‌బి వరుణ్, చరణ్, అబ్దుల్, పిడిఎస్‌యు మండల నాయకులు సంతోష్, ప్రేమ్‌సాయి, సింహమాద్రి, శివ, షబ్బీర్, విశ్వనాథ్, కిషోర్, అశోక్, మురళీధర్ తదితర విద్యార్థి సంఘం నాయకులు పాల్గొన్నారు.

రెండు ద్విచక్రవాహనాలు ఢీ

- స్వల్పంగా గాయపడ్డ ఓ వ్యక్తి కాలుపై కదిలిన లారీచక్రాలు - కాలిపాదం ఛిద్రంతో మెరుగైన శస్త్రచికిత్సల వైద్యంకై ప్రభుత్వవైద్యులు రెఫర్

బీటెక్ విద్యార్థినిపై ఇద్దరు యువకుల అత్యాచారం

- దిశ యాప్ ద్వారా ఫిర్యాదు చేసిన యువతి - సీరియస్‌గా తీసుకున్న ఎస్పీ అన్బురాజన్

- బాధిత యువతికి సత్వర న్యాయం - వివరాలు వెల్లడించిన దిశ డీఎస్పీ అంథోనప్ప

మీడియా సమావేశంలో మాట్లాడుతున్న దిశ డీఎస్పీ అంథోనప్ప

అనంతపురం, నవంబరు 4, ప్రభాతవార్త ప్రతినిధి

బీటెక్ విద్యార్థినిని భయపెట్టి ఇద్దరు యువకులు ఆమెపై అత్యాచారానికి పాల్పడ్డారు. దిశయాప్ ద్వారా ఆ యువతి ఫిర్యాదు చేయడంతో ఎస్పీ అన్బురాజన్ సీరియస్‌గా తీసుకున్నారు. దీంతో దిశ డీఎస్పీ అంథోనప్ప తన సిబ్బందితో నిందితులను అరెస్టు చేశారు. శనివారం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో డీఎస్పీ ఈ కేసుకు సంబంధించిన వివరాలను వెల్లడించారు. పెద్దవడుగూరు మండలం కొండూరు గ్రామానికి చెందిన క్రిష్ణారెడ్డి బెంగుళూరులో సాఫ్ట్‌వేర్ ఉద్యోగం చేస్తున్నారు. తాడిపత్రి నియోజకవర్గానికి చెందిన ఓ యువతి బీటెక్ రెండో సంవత్సరం చదువుతోంది. అతను ఆ యువతిని 5 సంవత్సరాలుగా తనను ప్రేమించాలని వేధిస్తూ, బ్లాక్ మెయిల్ చేస్తూ వేధించేవాడు. అక్టోబరు నెలాఖరులో ఆ యువతిని బెదిరించి బెంగుళూరుకు పిలపించుకున్నాడు. అక్కడ తన ఫ్రెండ్ రూమ్‌లో ఆమెకు ఇష్టం లేకున్నా శారీరకంగా అనుభవించాడు. ఆ విషయం తెలుసుకున్న ఆ యువతి క్లాస్‌మీట్ గుంతకల్లు వాసి దివాకర్‌బాబు కూడా ఆమెను బెదిరించాడు. తనతో ఫొటోలు ఉన్నాయని, గ్రూపులో పెడుతానని బెదిరించాడు. ఆ యువతిని గుంతకల్లులోని ఓ లాడ్జ్‌కు పిలపించుకుని అక్కడ రెండు రోజజుల ఆమెకు ఇష్టం లేకున్నా శారీరకంగా అనుభవించాడు. తరువాత ఆ విషయం తెలుసుకున్న కృష్ణారెడ్డి, ఆమె దివాకర్‌తో క్లోజ్‌గా ఉన్న ఫొటోలను ఆమె బంధువులకు సోషల్ మీడియాలో పెట్టి ఆమెను వేధింపులకు గురి చేశాడు. ఆ విషయం తెలుసుకున్న ఆమె తల్లిదండ్రులకు విషయం తెలిపింది. వారు దిశయాప్ ద్వారా వారి బాధను గ్రామ మహిళా పోలీసుకు తెలిపారు. వారి సూచనల మేరకు అనంతపురం దిశ మహిళా పోలీసుస్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. దీనిపై ఎస్పీ అన్బురాజన్ సీరియస్‌గా తీసుకున్నారు. నిందితులను పట్టుకోవాలని దిశ డీఎస్పీ అంథోనప్పకు ఆదేశించారు. డీఎస్పీ రెండు టీంలను ఏర్పాటు చేసి నిందితుల కోసం గాలించారు. శనివారం ఉదయం 10 గంటల సమయంలో నేషనల్‌పార్కు వద్ద ఉన్న నిందితులను సిఐ గోవిందు తన సిబ్బందితో వెళ్లి అరెస్టు చేశారు. నిందితులపై పలు సెక్షన్ల కింద కేసు నమోదు చేసి కోర్టుకు హాజరుపరిచారు.

ఏ చిన్న సమస్యయినా ఫిర్యాదు చేయండి : దిశ డీఎస్పీ అంథోనప్ప

ఏ చిన్న సమస్య అయినా మహిళలు, యువతులు, విద్యార్థులు ధైర్యంగా దిశ యాప్ ద్వారా ఫిర్యాదు చేయాలని దిశ డీఎస్పీ అంథోనప్ప తెలిపారు. తనపై అత్యాచారం, బెదిరింపు, అన్యాయాన్ని జరిగిన విషయాన్ని తమ తల్లిదండ్రులకు తెలిపి ధైర్యంగా దిశ యాప్ ద్వారా ఫిర్యాదు చేసిన ఆ యువతిని అభినందించారు. ప్రతి ఒక్కరూ భయపడ్డ వద్దని ధైర్యంగా పోలీసులను ఆశ్రయిస్తే న్యాయం జరుగుతుందన్నారు. చాలా మంది భయపడి ఫిర్యాదు చేయడం లేదని, దీంతో నిందితులు తప్పించుకుంటున్నారని అన్నారు. ఏ సమస్య ఉన్నా కూడా మహిళలు దిశ యాప్ ద్వారా ఫిర్యాదు చేస్తే సత్వర న్యాయం జరుగుతుందని తెలిపారు.

అందరికి రక్ష... ఆరోగ్య సురక్ష....

- కాటీగానికాల్వ సర్పంచ్ శీలక శారద ఆదినారాయణరెడ్డి

వైద్యపరీక్షలు పరిశీలిస్తున్న ప్రజా ప్రతినిధులు

మందులు అందజేస్తున్న సర్పంచ్, ఎంపిటిసి.డాక్టర్లు.

అనంతపురం రూరల్,నవంబర్04(ప్రభాతవార్త):

రాష్ట్రంలోని ప్రజలందరికి రక్ష జగనన్న ఆరోగ్య సురక్ష అని కాటీగానికాల్వ గ్రామ సర్పంచ్ శీలక శారద ఆదినారాయణరెడ్డి తెలిపారు. శనివారం అనంత రూరల్ మండలం కాటీగానికాల్వ గ్రామంలో అధికారులు జగనన్న ఆరోగ్య సురక్ష క్యాంపు నిర్వహించారు.ఈ కార్యక్రమానికి సర్పంచ్ శీలక శారద ఆదినారాయణరెడ్డి, ఎడిసిసి బ్యాంక్ డైరెక్టర్ జనార్దన్‌రెడ్డి,మండల కన్వీనర్ గోవిందరెడ్డి,జెడ్‌పిటిసి చంద్రకుమార్ హాజరైయ్యారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వం వైద్యానికి పెద్ద పీట వేస్తోంది.ఇందులో భాగంగా ఇప్పకే ప్రభుత్వం ఎన్నో విప్లవాత్మక చర్యలు చేపట్టారు.తాజాగా రాష్ట్ర వ్యాప్తంగా కనీవినీ ఎరుగనీరీతిలో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు.మండల వ్యాప్తంగా ప్రతి ఇంటికీ వైద్య సిబ్బంది సందర్శించి బీపి, షుగర్, లాంటీ పరీక్షలు చేస్తూ వైద్య శిబిరాలు ఏర్పాటు చేసి చికిత్స అందివడం జరుగుతుండడంతో ప్రజల నుంచి విశేష స్పందన వస్తు గతంలో ఏ ముఖ్యమంత్రి ప్రజల ఆరోగ్యంపై ఇంత శ్రద్ధ వహించలేదని జగనన్నకు రుణపడి ఉంటామంటూ హర్షం వ్యక్తం చేయడం జరుగు తుందన్నారు. ఈ క్యాంపులు 376 మందికి వివిధ రకాల వైద్య పరీక్షలు నిర్వహించి వారి అందరికి తగిన మందులు ప్రజలకు అందజేయడం జరిగిందని మండల వైద్యాధికారి మనోజ్ తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ వై.పుల్లయ్య,కార్యదర్శి సర్దార్‌వలి,ఈశ్వరయ్య, విఆర్‌ఓ పల్లవి,డాక్టర్లు,ఏఎన్‌ఎంలు, ఆశావరకరర్లు, సచివాలయ కన్వీనర్లు,సచివాలయ ఉద్యోగులు, వలంటర్లీ,ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

క్యాట్ మొదటి లెవెల్ ఫలితాల్లో శ్రీ చైతన్య విజయ దుందుబి

విద్యార్థులను అభినందిస్తున్న దృశ్యం

అనంతపురం న్యూటౌన్, నవంబర్ 4 ప్రభాతవార్త

క్యాట్ 2023-24 ఒలంపియాడ్ మొదటి లెవెల్ ఫలితాల్లో అనంతపురం జోన్ శ్రీ చైతన్య పాఠశాలలకు చెందిన 1501 మంది విద్యార్థులు రెండవ లెవెల్‌కు అర్హత సాధించారని శ్రీ చైతన్య విద్యా సంస్థల ఎజిఎం సుబ్బారెడ్డి తెలియజేశారు. ఈ సందర్భంగా స్థానిక కమ్మభవన్ సమీపంలోని శ్రీ చైతన్య పాఠశాలల్లో ఏర్పాటు చేసిన అభినందన కార్యక్రమానికి విచ్చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. దేశంలోనే అత్యంత ప్రాచుర్యం పొందిన ఒలంపియాడ్ పరీక్షలో క్యాట్ ఒలంపియాడ్ ఒకటని అంతటి పరీక్షలలో మన అనంతపురం జోన్‌కి చెందిన శ్రీ చైతన్య విద్యార్థులు మ్యాథ్స్ ఒలంపియాడ్‌లో 539 మంది, ఫిజిక్స్ ఒలంపియాడ్‌లో 415 మంది, కెమిస్ట్రీ ఒలంపియాడ్‌లో 547 మంది విద్యార్థులు రెండవ లెవెల్‌కు ఎంపిక అవ్వడం హర్షించ దగ్గ విషయం అన్నారు. పరిష్టమైన పాఠ్య ప్రణాళిక, అత్యంత అనుభవం కలిగిన ఉపాధ్యాయుల నిరంతర పర్యవేక్షణతోనే ఇలాంటి విజయాలు సాధ్యమవుతా యని, వీటితోపాటు తల్లిండ్రులు సహకారం అందించడం అభినందనీయన్నారు. ఈ సందర్భంగా రెండవ లెవెల్‌కి అర్హత సాధించిన విద్యార్థులకు ప్రత్యేకంగా శుభాకాంక్షలు తెలియజేస్తూ రెండవ లెవెల్‌లో కూడా మంచి ఫలితాలు సాధించి తల్లిదండ్రులకు, పాఠశాలకు మంచి పేరు తీసుకు రావాలని కాంక్షించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ విశ్వనాథ్, తభసుమ్, సమీనాఖాన్, నేత్రావతి, వీరేష్ బాబు, నారాయణస్వామి, శ్రీనివాస్‌బాబు, కోఆర్డినేటర్స్ రాధాకృష్ణ, తిరుమలేష్, శ్రీనివాస్, నాగభూషణం, డీన్లు, ఇన్‌చార్జ్‌లు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

విజిలెన్స్ వారోత్సవాలను జయప్రదం చేద్దాం

- విజిలెన్స్ డిపార్ట్ మెంట్ ఎస్పి మునిరామయ్య - యువతకు రేపటి రోజున పోటీలు

విజిలెన్స్ డిపార్ట్‌మెంట్ ఎస్పీ మునిరామయ్యకు పుష్పగుచ్ఛం అందజేస్తున్న దృశ్యం

అనంతపురం న్యూటౌన్, నవంబర్ 4 ప్రభాతవార్త

విజిలెన్స్ వారో త్సవాలలో భాగంగా యువతకు అవినీతి నిర్మూలనపై నిర్వహిస్తున్న అవగాహన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేయాలని అనంతపురం జిల్లా విజిలెన్స్ డిపార్ట్‌మెంట్ ఎస్పీ మునిరామయ్య వారిని ఆహ్వానించిన నెహ్రూ యువ కేంద్రం అనంతపురం ప్రతి నిధులు. ప్రతి సంవత్సరం అక్టోబర్ 31వ తారీఖు నుంచి నవంబర్ 5వ తారీఖు వరకు కేంద్ర విజిలెన్స్ కమిషన్ వారు దేశం మొత్తం అవినీతి నిర్మూలనపై ప్రజల్లో అవగాహన కల్పించడానికి జాతీయ విజిలెన్స్ వారోత్సవాలు నిర్వహించడం జరుగుతుంది. అదే విధంగా నేటి యువత రేపటి దేశ నిర్మాణంలో ప్రభుత్వ అధికారులుగా అనేక పదోన్నతులు నిర్వహిస్తారు. కాబట్టి వారికి యుక్త వయస్సు నుంచి అవినీతి నిర్మూలనపై అవగాహన పెంచేందుకు నెహ్రూ యువ కేంద్రం అనంతపురం, జాతీయ యువజన వ్యవహారాలు, క్రీడా శాఖ, భారత్ ప్రభుత్వం వారు ఎ స్సార్ ఎడ్యుకేషన్ సొసైటీ, ప్రగతి పథం యూత్ అసోషియేషన్ వారితో సంయుక్తంగా నవంబర్ 5వ తారీఖున జిల్లాలో 18 నుంచి 29 సంవత్సరాల వయస్సు కలిగినటువంటి యువతకు నెహ్రూ యువ కేంద్రం మీటింగ్ హాల్‌లో క్విజ్, వక్తృత్వ పోటీలు నవంబర్ 5వ తారీఖు ఉదయం 9:30 గంటలకు నిర్వహిస్తున్నారు. ఇందులో పాల్గొన్న ప్రతి ఒక్క యువకుడికి కేంద్ర ప్రభుత్వ ప్రశంసా పత్రం, విజేతలకు ప్రశంసా పత్రాలు, బహుమతులు అందించడానికి ముఖ్య అతిథిగా విచ్చేయాలని అనంతపురం జిల్లా నూతన విజిలెన్స్ డిపార్ట్‌మెంట్ ఎస్పీగా బాధ్యతలు స్వీకరించినటువంటి ఎం.ముని రామయ్యని నెహ్రూ యువ కేంద్రం అనంతపురం ప్రోగ్రామ్ ఇన్‌చార్జ్ శ్రీనివాసులు, రాష్ట్రపతి అవార్డు గ్రహీత భరత్, ఎస్సార్ ఎడ్యుకేషన్ సొసైటీ వ్యవస్థాపకులు సుంకర రమేష్, యువ జాగృతి సంస్థల వ్యవస్థాపకులు వెంకటేష్, కావునాడు జిల్లా అధ్యక్షులు పేరూరు శీను, ఆహ్వానించడం జరిగింది.

మహిళా రిజర్వేషన్ల బిల్లులో

బిసి మహిళలకు తీవ్ర అన్యాయం

మాట్లాడుతున్న బిసి సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు జోగి రాజేంద్ర

అనంతపురం కల్చరల్, నవంబర్ 4 ప్రభాతవార్త

మహిళా రిజర్వేషన్ల బిల్లులో బిసి మహిళలకు తీవ్ర అన్యాయం చేశారని బిసి సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు జోగి రాజేంద్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. బిసి సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు కేసన శంకర రావు సోమవారం చేయబోయే దీక్షకు సంఘభావంగా అనంతపురం నగరంలో సోమవారం పెద్ద ఎత్తున కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా నిరసన ర్యాలీ చేపడుతున్నామని బిసి సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు జోగి రాజేంద్ర రాష్ట్ర కార్యదర్శి సురేంద్ర గౌడ్ శనివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో తెలిపారు. కేంద్ర ప్రభుత్వం పార్లమెంట్‌లో ప్రవేశ పెట్టి ఆమోదింప చేసుకున్న మహిళా బిల్లు ద్వారా దేశంలోనే అత్యధిక జనాభా గల ఓబిసి మహిళలకు తీవ్ర అన్యాయం జరిగిందన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో రాజ్యాంగ సవరణ ద్వారా ఓబిసి మహిళలకు రిజర్వేషన్లు కల్పించి మరోవైపు శాసనాలు చేసే ఉన్నత స్థాయి గల పార్లమెంట్, అసెంబ్లీలల్లో రిజర్వేషన్లు నిరాకరించడం ధ్వంధ్వ నీతి కాదా అని ప్రశ్నించారు. చట్టసభల్లో ఓబిసిలకు జనాభా దామాషా ప్రకారం రాజ్యాంగ సవరణ బిల్లును తక్షణమే ప్రవేశ పెట్టాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో పెద్ద ఎత్తున ఉద్యమాలకు శ్రీకారం చుడతామని కేంద్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు. కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి లక్ష్మినారాయణ, రాయలసీమ యువజన అధ్యక్షులు జశ్వంత్, జిల్లా యువజన అధ్యక్షులు నాగరాజు, జిల్లా ప్రధాన కార్యదర్శి ఇమామ్ హుస్సేన్, జిల్లా కార్యదర్శి శ్రీనివాస్ బాబుగౌడ్, జిల్లా ప్రచార కార్యదర్శి కౌడికి మధు, నగర అధ్యక్షులు అంకె తేజ, నగర యువజన అధ్యక్షుడు తలారి అంజి, బాషా, దాదు తదితరులు పాల్గొన్నారు.

బావితరాల భవిష్యత్తు బాబుతోనే సాధ్యం

రచ్చబండ కార్యక్రమంలో మాట్లాడుతున్న ఆలం నరసానాయుడు

నార్పల రూరల్, నవంబర్ 4 ప్రభాతవార్త

బావితరాల భవిష్యత్తు మన ప్రాంతం మన ఊరు అభివృద్ధి చెందాలంటే చంద్రబాబునాయుడుతోనే సాధ్యమని ఆ దిశగా ప్రతి ఒక్కరూ సైనికుల్లా పనిచేసి చంద్రబాబునాయుడును సిఎంగా చేయడమే లక్ష్యంగా ముందుకు సాగాలని రాష్ట్ర కార్యదర్శి, ద్విసభ్య కమిటీ సభ్యులు ఆలం నరసానాయుడు పేర్కొన్నారు. మండలంలోని వెంకటాంపల్లి గ్రామంలో శనివారం బాబు షూరిటీ భవిష్యత్తు గ్యారెంటీ ప్రజావేదిక రచ్చబండ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రతి ఇంటికి కార్యక్రమానికి సంబంధించి కరపత్రాలను పంపిణీ చేశారు. చంద్రబాబును ముఖ్యమంత్రిని చేసుకుంటేనే మన ఊరు, మన ప్రాంతం అభివృద్ధి చెందుతాయన్నారు. అనంతరం అక్కడ ఏర్పాటు చేసిన రచ్చబండ కార్యక్రమంలో స్థానికులు సమస్యలు తెలియచేశారు. ఈ సందర్భంగా ఆలం నరసానాయుడు మాట్లాడుతూ రాష్ట్ర భవిష్యత్తుకు చంద్రబాబునాయుడు అహర్నిశలు కష్టపడి రాష్ట్ర రూపురేఖలు మార్చారన్నారు. ఈ పిచ్చి సైకో జగన్‌రెడ్డి అధికారంలోకి వచ్చిన తరువాత ఏమి అభివృద్ధి జరిగిందని ఒకసారి ఆలోచించాలని వ్యవస్థ నాశనం అయిందన్నారు. యువతకు ఉద్యోగాలు లేకుండా అక్రమాలు, దౌర్జన్యాలు, బెదిరింపులతో పాలన సాగుతోందన్నారు. అందుకే ఈ సారి ప్రజలు మేలుకోకపోతే ఈ రాష్ట్రం అదోగతి పాలవుతుందని 2024లో చంద్రబాబునాయుడును ముఖ్యమంత్రి చేసుకునే బాధ్యత మనందరిపై వుందని ఆయన తెలియచేశారు. ఈ కార్యక్రమంలో ఎర్రినాగప్ప, వెంకటేశ్వరనాయుడు, రాఘవనాయుడు, ఆదినరసింహ, ప్రకాష్, నాగేంద్ర, చంద్రబాబు, కొండా, తలారి కుళ్లాయప్ప, జాఫర్, నారాయణస్వామి, టి.నారాయణస్వామి, నాగేష్, ఆదెన్న, వెంకటేష్, వెంకటరాముడు, తదితరులు పాల్గొన్నారు.

ప్రజలకు ఆరోగ్య భద్రత కల్పిస్తున్న సిఎం జగనన్న

అనంతపురం రూరల్, నవంబర్04(ప్రభాతవార్త):

వైద్య పరీక్షలు చేయించుకుంటున్న ఎడిసిసి బ్యాంక్ డైరెక్టర్ జనార్దన్‌రెడ్డి

రాష్ట్రంలోని పేద ప్రజల ఆరోగ్య భద్రతకు సిఎం జగన్‌మోహన్‌రెడ్డి ఎంతో భరోసా కల్పించడం జరుగు తుందని ఎడిసిసి బ్యాంక్ డైరెక్టర్ జనార్దన్‌రెడ్డి తెలిపారు. శనివారం అనంత రూరల్ మండలం కాటీగాని కాల్వ గ్రామంలో అధికారులు జగనన్న ఆరోగ్య సురక్ష క్యాంపు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎడిసిసి బ్యాంక్ డైరెక్టర్ జనార్దన్‌రెడ్డి పాల్గొన్ని ఆయన ఆరోగ్య సురక్షలో వైద్యులు నిర్వహించే వైద్య పరీక్షలు నిర్వహించుకుని తగిన మందులు తీసుకొవడం జరిగింది. సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్య మంత్రి వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వం వైద్యానికి పెద్ద పీట వేసి ఇందులో భాగంగా రాష్ట్ర వ్యాప్తంగా కనీవినీ ఎరుగనీరీతిలో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాని తీసుకవచ్చి రాష్ట్ర వ్యాప్తంగా ప్రతి ఇంటికీ వైద్య సిబ్బంది సందర్శించి బీపి,షుగర్,లాంటీ పరీక్షలు చేస్తూ వైద్య శిబిరాలు ఏర్పాటు చేసి చికిత్స అందివడంజరుగుతుండడంతో ప్రజల నుంచి విశేష స్పందన వస్తు గతంలో ఏ ముఖ్యమంత్రి ప్రజల ఆరోగ్యంపై ఇంత శ్రద్ధ వహించలేదని ఆరోగ్య సురక్షలో నిర్వహించే వైద్య పరీక్షలు బయట చేయించుకోవాలంటే వేల రూపాయాలు ఖర్చు కావడం జరుగుతుందని కాని ఈ క్యాంపులో వైద్యులు ఉచితంగా వైద్య పరీక్షలు నిర్వహించి మందులు అందించడం జరుగుతుందని ఇలాంటి కార్యక్రమానికి శ్రీకారం చూటిన సిఎం జగన్‌మోహన్‌రెడ్డికి రాష్ట్ర ప్రజలందరు రుణపడి ఉంటారన్నారు.

జర్నలిస్టులకు ఇళ్ల పట్టాలు ఇస్తున్న సీఎం జగన్‌కు కృతజ్ఞతలు

అనంతపురం, నవంబర్ 4 ప్రభాతవార్త బ్యూరో

జాప్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు కొత్తపల్లి అనిల్‌కుమార్‌రెడ్డి

రాష్ట్రంలో పాత్రికేయులు ఎంతో కాలంగా ఎదురు చూస్తున్న ఇళ్ల స్థలాలకు సంబంధించి ముఖ్య మంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి సానుకూలంగా నిర్ణయం తీసుకోవడం పట్ల జర్నలిస్టు అసోషియేషన్ ఆఫ్ ఆంధ్ర ప్రదేశ్ (జాప్) రాష్ట్ర ఉపాధ్యక్షుడు కొత్తపల్లి అనిల్‌కుమార్‌రెడ్డి కృతజ్ఞతలు తెలిపారు. సీఎం జగన్ పాదయాత్రలో పాత్రికేయులకు ఇచ్చిన మాటను నిలబెట్టు కుంటూ ఇళ్ల పట్టాల మంజూరు చేయడానికి ముందుకు రావడం పట్ల రాష్ట్ర వ్యాప్తంగా పాత్రికేయులు హర్షం వ్యక్తం చేస్తున్నా రన్నారు. రాష్ట్రంలో కొందరు మీడియా యాజమాన్యాలు ప్రభుత్వం పట్ల నిత్యం వ్యతిరేక వైఖరి అవలంభిస్తున్నప్పటికీ, ఆయన పట్టించుకోకుండా ఆయా మీడియా సంస్థల్లో పని చేసే పాత్రికేయుల స్థితిగతులను దృష్టిలో పెట్టుకొని ఈ నిర్ణయం తీసుకున్నారని తెలిపారు. గతంలో దివంగత సీఎం వైఎస్ఆర్ మాత్రమే పాత్రికేయులకు విలువైన ఇళ్ల స్థలాలు ఉచితంగా పంపిణీ చేశారని, ఫలితంగా వారి ఆర్థిక స్థితిగతులు గణనీయంగా మెరుగయ్యాయని వారు గుర్తు చేశారు. జర్నలిస్టుల సొంత ఇంటి కల నెరవేరడానికి సహకారం అందిస్తున్న రాష్ట్ర సమాచార శాఖ మంత్రి చెల్లుబోయిన వేణుగోపాల్, సమాచార శాఖ కమిషనర్ టి.విజయకుమార్‌రెడ్డి, జర్నలిస్టు సంఘాలు, సీనియర్ జర్నలిస్ట్‌లందరికీ పాత్రికేయుల తరపున కృతజ్ఞతలు తెలియజేశారు.

రాష్ట్రంలో స్వర్ణయుగం తేదేపాతోనే సాధ్యం

- 21వ డివిజన్‌లో బాబు షూరిటీ-భవిష్యత్తుకు గ్యారెంటీ - మాజీ శాసనసభ్యులు వైకుంఠం ప్రభాకర్‌చౌదరి

బాబుషూరిటీ-భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్న దృశ్యం

అనంతపురం అర్బన్, నవంబర్ 4 ప్రభాతవార్త

రాష్ట్రానికి స్వర్ణయుగం రావాలంటే తేదేపాతోనే సాధ్యమవుతుందని, వచ్చే ఎన్నికల్లో ప్రజలు ఆలోచించి ఓటు వేయాలని అనంతపురం మాజీ శాసనసభ్యులు వైకుంఠం ప్రభాకర్ చౌదరి పేర్కొన్నారు. శనివారం నగరంలోని 21వ డివిజన్ అంబేద్కర్ నగర్‌లో బాబు షూరిటీ-భవిష్యత్తుకు గ్యారెంటీకార్యక్రమం నిర్వహించారు. ముఖ్య అతిథిగా అనంతపురం మాజీ శాసనసభ్యులు వైకుంఠం ప్రభాకర్ చౌదరి, బాబు జగజ్జీవన్‌రామ్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఇంటింటికీ తిరిగి తెలుగుదేశం ప్రభుత్వం అధికారంలోకి రాగానే చేపట్టబోయే పథకాల గురించి ఇంటింటికీ తిరిగి ప్రజలకు వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తెలుగుదేశం పార్టీ అధికారంలోకి రాగానే తల్లికి వందనం పేరుతో మీ ఇంతట్లో ఎంత మంది పిల్లలు చదువుతుంటే వారందరికీ ఒక్కొక్క ఏడాదికి 15వేల రూపాయలు, ఆడబిడ్డ నిధి నుంచి 18 ఏళ్లు నిండిన ప్రతి స్త్రీకి నెలకు 1500, దీపం పేరుతో ప్రతి ఇంటికీ ఏడాదికి ఉ చితంగా మూడు గ్యాస్ సిలిండర్‌లు, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, 20 లక్షల మంది యువతకు ఉపాధి, న ఇరుద్యోగులకు యువ గళం నిధి నుంచి నెలకు 3వేలు భృతి, ప్రతి రైతుకు ఏటా 20వేలు ఆర్థిక సాయం, ఇంటింటికీ మంచి నీరు పథకం కింద ప్రతి ఇ ంటికీ రక్షిత తాగునీటి కుళాయి కనెక్షన్, పేదలకు సంపన్నులు చేయడానికి ప్రత్యేక పథక రూపకల్పన గురించి ప్రజలకు వివరించారు. కార్యక్రమంలో మారుతి కుమార్‌గౌడ్, సాకే గంపన్న, తలారి ఆదినారాయణ, బంగి నాగ, సాకే వెంకటేష్, పోతుల లక్ష్మినరసింహులు, పన్నూర్, డాక్టర్ లక్ష్మి ప్రసాద్, రాప్తాడు రంగా, చెరకు తోట పవన్, రుషి వర్ధన్, పూల బాషా, ముక్తియార్, గుర్రం నాగభూషణ, కాయగూరల విశ్వనాథ్, వెంకటేష్, నాగరాజు, రామాంజినేయులు, అరుణ్, సాయి, శ్రీను, ఇమ్రాన్, శిరీషాల రాంబాబు, తెలుగు మహిళలు విజయశ్రీరెడ్డి, సరళ, జానకీ శరీనా, సుజాత, కృష్ణవేణి పాల్గొన్నారు.

గ్రేడ్1, 2 పంచాయితీ కార్యదర్శుల అధికారాలను

పాలకపక్ష నేతలు,ఉన్నాత అధికారులు కాలరాస్తున్నారా?

- జీఓ ఉన్నా కూడా మేజర్ పంచాయితీలకు గ్రేడ్I అండ్ 2 కార్యదర్శులను పక్కన పెట్టి గ్రేడ్4 కార్యదర్శులకు కేటాయింపు,

- గ్రేడ్4 కార్యదర్శులు వీధులు నిర్వహించాలసిన చోట గ్రేడ్I కార్యదర్శులకు కేటాయింపు,

- రూరల్‌లో జరుగుతున్న కార్యదర్శుల విధులు నిర్వహణపై జిల్లా కలెక్టర్ దృష్టి పెట్టాలి.



productivity and efficiency of the employees.

2. In pursuance of the orders issued in G.O. 3rd read above, and in supersession of the guidelines issued in G.O. 2nd read above, Government hereby permit the competent authorities to effect the transfer of employees of Panchayat Raj, Panchayat Raj Engineering and RWS&S Departments in all the districts with immediate effect upto 15.08.2015. While making the transfers by the competent authorities, the following specific guidelines shall be followed.

Specific guidelines:

1. Employee who has completed more than five years of Service continuously at a duty station duly counting the total service rendered in all cadres shall be transferred without exception;
2. Employee who has completed less than five years of service may be transferred on administrative grounds.

a) Panchayat Secretaries:

(i) All Gram Panchayats were formed as GP Clusters for postings for Panchayat Secretaries. Hence, the Panchayat Secretaries shall be posted to the respective Gram Panchayat Clusters only according to their grade as ordered in Circular Memo No.11740/Mandal.I/2014 PR Dated 1.8.2014. In the event of shortage in a Grade, the next lower Grade Panchayat Secretaries shall be considered for posting. But in no case, Grade-IV Panchayat Secretaries be posted to Grade-I & II Panchayat clusters and Grade-III Panchayat Secretaries to Grade-I Panchayat clusters.

(ii) The Panchayat Secretaries should not be posted in their native Mandal. The existing Panchayat Secretaries working in their native mandals, if any, shall be transferred and posted outside their native mandal. No person shall be retained beyond (5) years of service in any mandal.

(iii) The Panchayat Secretaries who have been recruited through APPSC 2014

పంచాయితీరాజ్ జీఓలో మేజర్ పంచాయితీలలో గ్రేడ్I లేకపోతే గ్రేడ్2 కార్యదర్శులు విధులు నిర్వహించాలని అనే జీఓ కాపి

PROCEEDINGS OF THE MANDAL PARISHAD DEVELOPMENT OFFICER, MPP, ANANTHAPURAMU RURAL

Present – Sri. Y PULLAIAH Ass. Ass.

Rc. No.121/A/2015. Dt:-02.11.2015.

Sub:- Establishment - Panchayat Secretaries - M.P.P., Anantapuramu Rural - Temporary Alternate Arrangements on Administrative Grounds for Panchayat Secretaries of certain Gram Panchayats - Orders - Issued - Regarding.

*****

ORDER:

In the view of administrative convenience, certain temporary alternate arrangements are made for Panchayat Secretaries of certain Grama Panchayats of Anantapuramu Rural Mandal on administrative grounds as detailed below.

S.No	Name of Panchayat Secretary	Alternate Arrangements made to
1	M.Lakshmi Narayana	Kakkalapalli Colony, Rachanapalli and Akkampalli GPs

Concerned Panchayat Secretaries are requested to report at their respective Grama Panchayats immediately and submit compliance to this office immediately without fail.

The alternate arrangements are made purely on temporary basis and only for administrative convenience. The alternate arrangements will be withdrawn on further proceedings of higher authorities.

Mandal Parishad Development Officer
Mandal Praja Parishad,
Anantapuramu Rural.

To:
Sri. M.Lakshminarayana, Panchayat Secretary.
Copy to the Extension Officer (PR&RD), MPP, Anantapuramu Rural.
Copy to the Divisional Panchayat Officer, Anantapuramu.
Copy Submitted to the District Panchayat Officer, Anantapuramu for favour of kind information.

గ్రేడ్ 4 పంచాయితీ కార్యదర్శికి మేజర్ పంచాయితీలు కేటాయిస్తు ఇచ్చి ఉత్తర్వుల కాపి

అనంతపురం రూరల్,అక్టోబర్04(ప్రభాతవార్త):

అనంత రూరల్ మండలంలో పని చేస్తున్న పంచాయితీ కార్యదర్శుల పరిస్థితి ఎప్పుడు ఏట్లా మారుతుందే అర్థం కాక అయ్యే మాయ్య స్థితిలో పడి కార్యదర్శులు సతమతవడం జరుగుతున్నాట్లు విశ్వనియా సమాచారం. రూరల్ మండలంలో పని చేసే కార్యదర్శులను పై అధికారులు ఎప్పుడు ఏ గ్రామానికి మార్చుతారో తెలియాక వారు తలాలు పట్టుకుని ఆలోచించడం జరుగుతుంది. ఎందుకంటే ఇక్కడ గ్రేడ్1 అండ్ 2 కార్యదర్శుల అధికారాలను పాలపక్ష నేతలు కాలరాస్తు డిపిఓ,ఎంపిడిఓలపై ఒత్తిడి పెట్టి మేజర్ పంచాయితీలలో విధులు నిర్వహించే గ్రేడ్1 అండ్ 2 కార్యదర్శులను గ్రేడ్4 పంచాయితీలకు గ్ర

ప్రజా సంక్షేమం కోసమే గడప గడపకు మన ప్రభుత్వం

- అట్టహాసంగా గడప గడపకు మన ప్రభుత్వం - చంద్రబాబును ప్రజలు నమ్మే స్థితిలో లేదు

- వాల్మీకి మహర్షికి ప్రత్యేక పూజలు నిర్వహించిన విప్ కాపు

వాల్మీకి విగ్రహానికి పూజలు చేస్తున్న దృశ్యం, సంక్షేమ పథకాలను వివరిస్తున్న దృశ్యం

గుమ్మఘట్ట,నవంబర్ 4,ప్రభాతవార్త: ప్రజా సంక్షేమం కోసమే గడప గడపకు మన ప్రభుత్వం అని రాయదుర్గం ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ కాపు రామచంద్రారెడ్డి అన్నారు.మండల పరిధిలోని గొల్లపల్లి గ్రామంలో శనివారం సర్పంచ్ గౌని అనంతమ్మ అధ్యక్షతన వాల్మీకి వాల్మీకి మహర్షికి ప్రత్యేక పూజలు నిర్వహించి గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహించారు.కార్యక్రమానికి మఖ్య అతిదిగా హాజరైన రాయదుర్గం ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్య మంత్రి జగన్మోహన్‌రెడ్డి ఎంతో దృఢ సంకల్పంతో రాష్ట్ర అభివృద్ధి కోసం ప్రవేశ పెట్టిన గడప గడపకు మన ప్రభేత్వం క్యాక్రమం ప్రజాదరణ పోందుతుందని తెలియజేశారు.ఇంటి వద్దకే సంక్షేమ పథకాలు అందిస్తున్న ప్రభుత్వానికి మద్దతు పలకాలని కోరారు.మరోసారి జగనన్నను ఆశీర్వదించాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పలాలు ఏస్థాయిలో ఏఏ వర్గాలకు అందుతున్నాయే ఏ మాత్రం అందుతున్నాయే అన్న అంశాలపే విప్ కాపు ఆరా తీశారు.టిడిపి నాయకులు అడ్డుగోలుగా రాష్ట్రాన్ని దోపిడి చేసి గజ దోంగల్లా పంచుకు తిన్నారని విమర్శించారు. స్కిల్ స్కామ్‌లో దొంగలా దొరికినా చంద్రబాబును ప్రజలు నమ్మేస్థితిలో లేరన్నారు.ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ నరసింహమూర్తి,మండలకన్వీనర్ గౌని కాంతారెడ్డి, ఎంపిపి భవాని,జడ్పిటిసి మహేష్,జిల్లా ప్రధాన కార్యదర్శి మాధవరెడ్డి,ఎస్సీ సెల్ రాష్ట్ర కార్యదర్శి బిటిసి గోవింద్,కాంట్రాక్టర్ ఆర్‌టి కాంతారెడ్డి,మాజీ జడ్పిటిసి వన్నప్ప.డీలర్ల సంఘం ఉపాధ్యక్షుడు గోవిందప్ప, సచివాలయ మండల కన్వీనర్ సుధాకర్‌రెడ్డి, రాజశేఖర్, శేఖర్‌రెడ్డి,నాగిరెడ్డి.బాగన్న,ఈరన్న,సిద్దప్ప,చిత్రశేఖరప్ప, పల్లకిరెడ్డి,నారాయణరెడ్డి,కేఎం రాజు,ఆయా శాఖల అధికారులు,సచివాలయ సిబ్బంది,వాలంటీర్లు,వార్డు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

అన్ని వర్గాలకు న్యాయం చేయడమే వైసిపి ప్రభుత్వం లక్ష్యం- ఎమ్మెల్యే

ధర్మవరంలో బస్సు యాత్ర దృశ్యం

ధర్మవరం,నవంబర్ 4,ప్రభాతవార్త: రాష్ట్రంలో అన్ని సామాజిక వర్గాలకు సమ న్యాయం చేసేది కేవలం వైసిపి ప్రభుతమేనని ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి పేర్కొన్నారు.ఈ సందర్భంగా పట్టణానికి శనివారం సామాజిక సాధికారిక బస్సు యాత్రఅనే కార్యక్రమం నిర్వహించారు.పట్టణంలో ప్లెక్సీలు ఏర్పాటు విజయవతం కావడంలో నాయకుల, కార్యకర్తల కృషిచేశారు.ఈ కార్యక్రమానికి ఎంపి గోరంట్ల మాధవ్,జిల్లా ఇంచార్జ్ మంత్రి జయరాం,మాజీ మంత్రి అనిల్ యాదవ్,పెనుకోండ ఎమ్మెల్యే మాజీ మంత్రి శంకర నారాయణ తదితరులు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు.తదుపరి ఎమ్మార్వో ఆఫిస్‌ఎదురగా జరిగిన ఓ కార్యక్రమంలో ఎమ్మెల్యే ఏతిరెడ్డి మాట్లాడుతూ నాడు టిడిపి ప్రభుత్వం కేవలం కమ్మ సామాజిక వర్గానికి మాత్రమే న్యాయం చేసిందని,కానీ వైసిపి ప్రభుత్వం అన్ని వర్గాల వారికి సమన్యాయం చేస్తూ వివిధ రకాల పదవులు,బాధ్యతలను అప్పగించడం జరిగిందని తెలిపారు.ఇందు కోసం ముఖ్య మంత్రి జగన్మోహన్‌రెడ్డి చేస్తున్న కృషి అనన్య నియమని ప్రజలు కూడా వ్యక్తం చేస్తున్నారని వారు తెలిపారు.నేడు జగన్మోహన్‌రెండ్డి బీసి,ఎస్టీ,ఎస్సీ,మైనార్టిలకు అత్యంత ప్రాధాన్యత ఇస్తూ రాష్ట్ర అభివృద్ధికి కృషి చేస్తున్నారని తెలిపారు.ఇల్లు లేని పేదవాళ్లకు ఇంటి పట్టాలను,ఇళ్లను నిర్మించిన ఘనత జగన్మోహన్‌రెడ్డికే దక్కిందన్నారు.రాజకీయాలకు అతీతంగా ప్రభుత్వ సంక్షేమ పథకాలను వర్తింపజేసిందని తెలిపారు.దేశ రాజకీయాలలో మంచి చేసి ఉంటే నాకి ఓటేయండి అని జగన్మోహన్‌రెడ్డి చెప్పడంలో ఎంత నిజాయతీ ఉందో ప్రజలు తెలుసుకోవడం జరిగిందని తెలిపారు.చంద్రబాబు నాయుడుకు వచ్చే ఎన్నికల్లో రాష్ట్ర ప్రజలే బుద్ధి చెబుతారని తెలిపారు.భారతదేశ చరిత్రలో నినాదాలు గానే మిగిలిపోయిన సామాజిక సాధికారిత బడుగులకు రాజ్యాధికారాన్ని సహకారం చేసిన ఘనత ముఖ్య మంత్రి జగన్మోహన్‌రెడ్డికే దక్కిందని తెలిపారు.గత నాలుగున్నర సంవత్సరాలలో వైసిపి ప్రభుత్వం ఎస్సీ,ఎస్టీ,బీసీ,మైనార్టి వాళ్లకు ఏమి మేలు చేసిందో వారు వివరించారు.ఈ కార్యక్రమంలో అనిల్ కుమారన యాదవ్,మంత్రి పుంగనూరు జయరాం,ఎంపి గోరంట్ల మాధవ్,జడ్పిచైర్మన్ గిరిజమ్మ,ఎమ్మెల్యే శంకర నారాయణ,ఎస్టీ కమిషన్ సభ్యులు ఒడిత్యా శంకర్ నాయక్,మున్సిపల్ చైర్మన్ లక్ష్మి తదితర నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

గోపూజ చేస్తే యజ్ఞం చేసినంత పుణ్యఫలం

- బ్రహ్మశ్రీ డా.చాగంటి కోటేశ్వరరావు

ప్రవచనాలు చేస్తున్న చాగంటి కోటేశ్వర్‌రావు , హాజరైన భక్తులు

అనంతపురం సిటీ, నవంబర్ 4 ప్రభాతవార్త గోపూజ చేస్తే యజ్ఞం చేసినంత పుణ్యఫలం లభిస్తుందని బ్రహ్మశ్రీ డా.చాగంటి కోటేశ్వరరావు ఉద్బోదించారు. ధర్మవర్ధిని ట్రస్టు ఆధ్వర్యంలో జెఎన్‌టియుఏ కళాశాల మైదానంలో మాతృ చతుష్టయము అంశంపై రెండు రోజులపాటు నిర్వహించే ప్రవచనాలను శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా భక్తులను ఉద్దేశించి బ్రహ్మశ్రీ చాగంటి కోటేశ్వరరావు నలుగురు మాతృ స్వరూపాలలో భూమాత, గోమాతల వైభవాన్ని తొలి రోజు వివరించారు. మనిషితోపాటు సృష్టిలో సమస్తకోటి ప్రాణులకు తల్లి జన్మనిస్తే మరణానంతరం భూదేవి తనలో వాటిని దాచుకుంటుందని వివరించారు. భూమాతకు ఉన్న ఓర్పు సృష్టిలో ఏ ప్రాణికి ఉండదన్నారు. ఈ సందర్భంగా గోమాతను వేదికపై పూజించి గోమాతలో ఏ విధంగా నిక్షిప్తమై ఉంటాయో వివరించారు. కార్యక్రమంలో విసి రంగ జనార్ధన్, కళాశాల ప్రిన్సిపాల్ సత్యనారాయణతోపాటు అధ్యాపకులు, విద్యార్థులతోపాటు పెద్ద ఎత్తున భక్తులు పాల్గొని ప్రవచనాలను ఆలకించారు.

ముఖ్యమంత్రి పర్యటన వివరాలు

పుట్టపర్తి, నవంబర్ 04, ప్రభాతవార్త రాష్ట్ర ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్మోహన్ రెడ్డి రైతుభరోసా, పిఎం కిసాన్ మొత్తాలను రైతుల ఖాతాలలోకి వర్చువల్ విధానం ద్వారా జమచేసే కార్యక్రమానికి ఈ నెల 7వ తేదిన పుట్టపర్తి విచ్చేస్తుండడంతో ఆయన పర్యటన వివరాలు ఈ క్రింది విధంగా అధికార వర్గాలు తెలియజేశాయి. ఆ రోజు ఉదయం 09:00 గంటలకు ముఖ్యమంత్రి నివాసం నుండి రోడ్డు మార్గం గుండా బయలుదేరి 09:20 గంటలకు గన్నవరం విమానాశ్రయంచేరకుంటారని, అక్కడి నుండి 09:30 గంటలకు ప్రత్యేక విమానంలో బయలుదేరి ఉదయయం 10:15 గంటలకు శ్రీసత్యసాయి విమానాశ్రయం చేరుకుంటారన్నారు. అక్కడ ప్రజా ప్రతినిధులు, నాయకులతో ముచ్చటించిన అనంతరం 10:25కు అక్కడి నుండి బయలుదేరి 10:45 గంలకు సభాస్థలకి చేరుకుంటారని, సభలో జ్యోతి ప్రజ్వలన చేసిన అనంతరం 10:50 నండుడి 11:05 వరకు ప్రముఖుల ప్రసంగాలు, 11:05 నుండి 11:10 వరకు ఎవి ప్లేయింగ్, 11:10 నుండి 11:20 వరకు రైతులతో ముఖాముఖి, 11:20 నుండి 12:05 గంటల వరకు ముఖ్యమంత్రి ప్రసంగం, 12:05 నుండి 12:15 వరకు రైతుభరోసా, పిఎంకిసాన్ మొత్తాలను బటన్ నొక్కి రైతుల ఖాతాలలోకి జమచేయడం,మెగా చెక్ పంపిణీ, 12:20 గంటలకు జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా సత్కారం అనంరతం అక్కడి నుండి బయలుదేరి 12:25 గంటలకు పుట్టపర్తి విమానాశ్రయంచేరుకొని అక్కడి నుండి ప్రత్యేక విమానంలో గన్నవరం ఏయిర్‌పోర్టుకు తిరిగి వెళ్ళనున్నట్లు అధికార వర్గాలు తెలియజేశాయి.

అనారోగ్యంతో వెలుగు ఉద్యోగి మృతి

కంబదూరు,నవంబర్ 4,ప్రభాతవార్త:

నాగభూషణ(55) (ఫైల్‌ఫోటో)

డిఆర్‌డిఏ వెలుగులో చిత్తూరు జిల్లా కర్వేట్ నగర్‌లో గతంలో కన్వీనర్, కోఆర్డినేటర్‌గా పనిచేసిన కంబదూరు నాగభూషణ(55) అనారోగ్యంతో బాధపడుతూ శనివారం అనంతపురంలోని ఓ ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందారు. డిఆర్‌డిఏ వెలుగులో ఈయన కంబదూరు,చిత్తూరు జిల్లాల్లో 7 సంవత్సరాల క్రితం రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన నాగభూషణ మంచానికి పరిమితం కావాల్సి వచ్చింది. దీంతో అప్పటినుంచి విధులకు హాజరుకాకపోవడంతో కుటుంబ పోషణ కష్టంగా మారిందని మృతుడి కుటుంబ సభ్యులు కన్నీటి పర్యంతం అయ్యారు. ప్రభుత్వం తమను ఆదుకోవాలని వారు బోరున విలపించారు. మృతిపై పలువురు దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు.మృతునికి భార్య ఒక కుమారుడు,ఆరుగురు కుమార్తెలు ఉన్నారు.

ముఖ్యమంత్రి పర్యటనను విజయవంతం చేద్దాం

- కార్యకర్తల సమీక్ష సమావేశంలో.. ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి

మాట్లాడుతున్న ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి

చెన్నేకొత్తపల్లి, నవంబర్ 4 ప్రభాతవార్త ఈ నెల ఏడవ తారీఖున శ్రీ సత్యసాయిజిల్లా పుట్టపర్తిలో జరిగే ముఖ్యమంత్రి పర్యటనను విజయవంతం చేయాలని, శనివారం, మండల కేంద్రమైన చెన్నేకొత్తపల్లి ఎంపిడిఓ కార్యాలయంలో ఎంపిపిలు, జడ్పిటిసిలు, ఎంపిటిసిలు, సర్పంచులు, డైరెక్టర్లు, వార్డు మెంబర్లు, చైర్మన్లు, మండల నాయకులు, కార్యకర్తలతో ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి, సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. గౌరవ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అధికారం చేపట్టినప్పటికీ నుంచి ఆంధ్రరాష్ట్రంలో చేపట్టిన సంక్షేమ క ఆర్యక్రమాల ద్వారా లబ్ది పొందిన ప్రతి ఒక్క లబ్దిదారున్ని ముఖ్యమంత్రి పర్యటన కార్యక్రమాన్ని హాజరయ్యే విధంగా చూడాలని సూచించారు. ప్రతి ఒక్క లబ్దిదారునికి మన ప్రభుత్వం వచ్చిన తర్వాత ఏమి లబ్ది చేకూరినదో తెలియజేసి ముఖ్యమంత్రి పర్యటనను విజయవంతం చేయాలని నాయకులకు కార్యకర్తలకు సూచించారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి మైలారం గోవిందరెడ్డి, ఎంపిపి మజి ఇజగ అంజలి, మండల కన్వీనర్ నర్సిరెడ్డి, సొసైటీ అధ్యక్షులు దోలా రామచంద్రారెడ్డి, మార్కెట్‌యార్డు వైస్ చైర్మన్ బొగ్గ కృష్ణ, నాయకులు, ప్యాదిండి నరసింహారెడ్డి, పవన్‌కుమార్‌రెడ్డి, ఎస్‌టిడి శ్రీనివాసరెడ్డి, మండల నరసింహులు, మనేరు నరసింహులు, నాగరాజు, కార్యకర్తలు పాల్గొన్నారు.

సీఎం పర్యటనను జయప్రదం చేయాలి

- ఎమ్మెల్యే డాక్టర్ పివి.సిద్దారెడ్డి

సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే సిద్దారెడ్డి

కదిరి, నవంబర్ 4 ప్రభాతవార్త ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి జిల్లా పర్యటనను జయప్రం చేయాలని ఎమ్మెల్యే పివి.సిద్దారెడ్డి పేర్కొన్నారు. శనివారం పట్టణంలోని మున్సిపల్ కార్యాలయంలో సీఎం పర్యటనపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ఈ నెల 7న మంగళవారం పుట్టపర్తికి ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి విచ్చేస్తున్నారని ఆయన పర్యటనను జయప్రదం చేయాల్సిన అవసరం మనందరిపై ఉందన్నారు. వైకాపా ప్రభుత్వం అధికారం చేపట్టిన తర్వాత రాష్ట్రంలో పెద్ద ఎత్తున సంక్షేమ పథకాలను అమలు పరిచారని, లబ్ది పొందిన ప్రతి ఒక్కరూ కార్యక్రమంకు వచ్చే విధంగా చొరవ తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ శ్రీహరిబాబు, కౌన్సిలర్లు, వైకాపా నాయకులు జీలాన్, సాధిక్, తదితరులు పాల్గొన్నారు.

స్మార్ట్ ఫోన్ వినియోగం పట్ల అప్రమత్తంగా ఉండండి

- డిఐజి అమ్మిరెడ్డి యువతకు పిలుపు

అవగాహన కల్పిస్తున్న డిఐజి అమ్మిరెడ్డి

అనంతపురం న్యూటౌన్, నవంబర్ 4 ప్రభాతవార్త స్మార్ట్ ఫోన్ ఉపయోగం ద్వారా సైబర్ నేరగాళ్ల మాయలో పడకండని అనంతపురం డిఐజి అమ్మిరెడ్డి యువతకు పిలుపునిచ్చారు. ఆన్‌లైన్ లైంగిక దోపిడీ నివారణ సైబర్ నేరాలపై పోరాటం అంశంపై ఎన్ఎస్ఎస్, సిఐఎఫ్, హ్యాండ్స్ సంయుక్త ఆధ్వర్యంలో శనివారం ఆర్ట్స్ కళాశాలలో ఏర్పాటు చేసిన అవగాహన కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. ప్రస్తుత సమాజంలో సమాచార సాంకేతిక అభివృద్ధి చెందుతోందన్నారు. సెల్‌ఫోన్ వినియోగం నిత్య అవసరంతగా మారుతోందన్నారు. ఇది అనేక సమస్యలకు దారి తీస్తోందని, కొత్త సమస్యలను మానవ జీవితంలోకి తెస్తోందన్నారు. అందుకే ప్రజలు ముఖ్యంగా యువత స్మార్ట్ ఫోన్ స్థానంలో బేసిక్ ఫోన్‌లను వాడుకోవాలని సూచించారు. సైబర్ నేరగాళ్లు వల్ల ఎక్కువగా యువత నష్ట పోతోందన్నారు. మొత్తం నేరాల్లో 10 శాతం సైబర్ కేసులు ఉంటున్నాయని తెలిపారు. ఫోటో మార్ఫింగ్, అశ్లీల చిత్రాలు పంపడం వంటి వాటి ద్వారా సైబర్ నేరగాల్లు యువతను వేధింపులకు గురి చేస్తోందన్నారు. లోన్ యాప్‌లు రుణాలు ఇవ్వడం ద్వారా ప్రజలను వేధింపులకు గురి చేస్తున్నాయని, ముఖ్యంగా మహిళలను లక్ష్యం చేసుకుంటున్నాయని తెలియజేశారు. అందుకే అపరిచితులు ఆన్‌లైన్‌లో ఏదైనా సమాచారం అడిగితే ఇవ్వకూడదని తెలిపారు. ఎలాంటి సమస్యలు ఎదురై 1930 టోల్ ఫ్రీ నెంబర్‌కు ఫోన్ చేసి ఆన్‌లైన్ మోసాలపై ఫిర్యాదు చేయవచ్చని సూచరించారు. మారుతున్న సాంకేతిక సమాజంలో అన్ని కార్యకలాపాలు ఇంటర్‌నెట్ ద్వారా సాగుతున్నాయని, అయితే వినియోగంలో అప్రమత్తత అవసరమని ప్రిన్సిపాల్ ఎసిఆర్ దివాకర్‌రెడ్డి తెలిపారు. ఆన్‌లైన్ వలన జరిగే ఇబ్బందులను దృష్టిలో ఉంచుకునే విద్యార్థులకే సైబర్ నేరగాళ్లపై అవగాహన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశామని తెలిపారు. మనం ఉపయోగించే ఇంటర్నెట్ కేవలం 5 శాతం మాత్రమే సురక్షితమని చిల్డ్రన్ ఆఫ్ ఇండియా నిర్వహకులు సుబ్రత్‌కుమార్ పేర్కొన్నారు. కార్యక్రమంలో సిఐఎఫ్ అధికారులు వైజయంతి, కొండన్న, ఎన్ఎస్ఎస్ అధికారులు విష్ణుప్రియ, సోమశేఖర్, సుధాకర్, జయలక్ష్మి, బాలాజీ నాయక్, శ్రీనివాసులు, రామకృష్ణ, కామర్స్ విభాగాధిపతి శ్రీరాములునాయక్, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

బాల్య వివాహాలను అరికట్టేందుకు పకడ్బంధీచర్యలు తీసుకుంటున్నాం

- జిల్లా కలెక్టర్ ఎం.గౌతమి

వీడియోకాన్ఫరెన్స్‌లో పాల్గొన్న జిల్లా కలెక్టర్ ఎం.గౌతమి

అనంతపురం కలెక్టరేట్, నవంబర్ 4 ప్రభాతవార్త విజయవాడ సిఎస్ క్యాంపు కార్యాలయం నుండి శనివారం సుస్థిరమైన అభివృద్ధి లక్ష్యాలు, ఆరోగ్యం, స్త్రీ శిశు సంక్షేమం - ప్రభుత్వ పథకాలు మరియు ఎస్‌డిజి సూచికలు, పాఠశాల విద్య, జగనన్నకు చెబుదాం తదితర అంశాలపై జిల్లా కలెక్టర్ వీడియోకాన్ఫరెన్స్ ద్వారా రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి డాక్టర్ కెఎస్ జవహర్‌రెడ్డికి తెలియచేశారు. అనంతపురం కలెక్టరేట్ నుండి వీడియోకాన్ఫరెన్స్‌లో జిల్లా కలెక్టర్ ఎం.గౌతమి, వివిధ శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో బాల్య వివాహాలను అరికట్టేందుకు నిరంతరం పకడ్బంధీ చర్యలు తీసుకుంటున్నామని వివరించారు. జిల్లాలోని పాఠశాలల్లో ప్రతిరోజు బాల్య వివాహాలు జరగడం వల్ల కలిగే అనర్థాలపై ప్రేయర్‌లో తెలియచేయడం జరుగుతోందన్నారు. ఎక్కడా బాల్య వివాహాలు జరగకుండా పూజారులు, ఖాజీలు, ఫాస్టర్లకు అవగాహన కార్యక్రమాలు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. బాల్య వివాహాలపై జిల్లా, డివిజన్, మండల స్థాయిలో నిరంతరం అవగాహన కార్యక్రమాలు చేపట్టడం జరుగుతోందన్నారు. ఎక్కడైనా బాల్య వివాహాలు జరుగుతుంటే తెలిస్తే బాధ్యతగా తక్షణం స్పందించి చర్యలు తీసుకుంటున్నామన్నారు. ఫిర్యాదు వచ్చినా ఊరు వదిలి పోకుండా పెళ్లి చేసుకోకుండా బైండోవర్ చేయించేలా ప్రత్యేక దృష్టి పెట్టామని, బాల్య వివాహం జరిగిపోయిందని తెలిస్తే చట్ట ప్రకారం వారిపై కేసు నమోదు చేస్తున్నామని తెలియచేశారు. ప్రతి నెలా జిల్లా ఎస్‌పి, సిడబ్ల్యుసి చైర్‌పర్సన్, ఐసిడిఎస్, ఇతర అనుబంధ శాఖల అధికారులతో సమావేశాన్ని నిర్వహించి బాల్య వివాహాలను అరికట్టడంపై అవసరమైన చర్యలు తీసుకుంటున్నామన్నారు. జిల్లాలో వంద శాతం స్థూల నమోదు నిష్పత్తి నమోదుకు చర్యలు చేపడుతున్నామని బాలికల డ్రాపౌట్‌లను తగ్గించి వారిని మళ్లీ పాఠశాల్లో చేర్పించేలా దృష్టి పెట్టామని, 5 నుండి 18 సంవత్సరాల ప్రతి ఒక్క చిన్నారిని పాఠశాలలో చేర్పించేలా ప్రత్యేక దృష్టి సారించామన్నారు. బాల్య వివాహాలు అరికట్టేందుకు నిత్యం మానిటర్ చేస్తున్నామని జిల్లా కలెక్టర్ వివరించారు. ఈ వీడియోకాన్ఫరెన్స్‌లో సిపిఒ అశోక్‌కుమార్, ఐసిడిఎస్ పిడి శ్రీదేవి, డిఎంహెచ్ఒ డాక్టర్ ఈ.బి.దేవి, ఎస్ఎస్ఎ ఏపిసి వరప్రసాద్, ఆర్యోగ్యశ్రీ జిల్లా కో ఆర్డినేటర్ కిరణ్‌కుమార్‌రెడ్డి, డిఇఒ నాగరాజ్, ఆర్‌డబ్ల్యుఎస్ ఎస్ఇ ఇహషాన్‌బాష, ప్రభుత్వ ఆసుపత్రి సూపరింటెండెంట్ వెంకటేశ్వరరావు, స్పందన తహశీల్దార్ వాణిశ్రీ, కంబదూరు ఎంఇఒ మదన్‌మోహన్, వివిధ శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

భవిష్యత్తులో ప్రసన్నాయన పల్లి పంచాయితీని కార్పోరేషన్‌లో విలీనం చేస్తాం

- గత ప్రభుత్వం ఈ పంచాయితీని పూర్తిగా విస్మరించింది

- ప్రత్యేక నిధులతో అభివృద్ధి చేసేలా చర్యలు తీసుకుంటాం

- గడపగడపకూ మన ప్రభుత్వంలో రాప్తాడు ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి

గడపగడపకూ మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహిస్తున్న దృశ్యాలు

రాప్తాడు, నవంబర్ 4 ప్రభాతవార్త అనంతపురం నగరానికి అతి సమీపంలో ఉన్న ప్రసన్నాయన పల్లి పంచాయితీని భవిష్యత్తులో అనంతపురం కార్పోరేషన్‌లో విలీనం చేసేలా చర్యలు తీసుకుంటామని రాప్తాడు ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి తెలిపారు. శనివారం ప్రసన్నాయనపల్లి పంచాయితీలో గడపగడపకూ మన ప్రభుత్వం కార్యక్రమాన్ని చేపట్టారు. అధికారులు సచివాలయ ఉద్యోగులు స్థానిక ప్రజా ప్రతినిధులు వాలెంటీర్లతో కలిసి ఇంటింటికీ వెళ్లారు. ప్రభుత్వం వచ్చినప్పటి నుంచి జరిగిన లబ్దిని వివరిస్తూ లబ్ది పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రకాష్‌రెడ్డి మాట్లాడుతూ.. అనంతపురం నుంచి చిన్మయ నగర్ మీదుగా బెంగుళూరు రోడ్డును గత ప్రభుత్వం విస్మరించింది. 100 ఇల్లును కూల్చేశారు కానీ రోడ్డు మాత్రం వేయలేదు. ప్రభుత్వం వచ్చిన తర్వాత చిన్మయ నగర్ నుంచి రాప్తాడు వరకు రోడ్డు వేయించాం. అలాగే బెంగుళూరు హైవే నుంచి ప్రసన్నాయన పల్లి వరకు కనెక్టివిటీ రోడ్లు వేయించాం. పండమేరు బ్రిడ్జి నిర్మాణానికి 7 కోట్ల నిధులు మంజూరు చేయించాం. పంచాయితీలో 640 మందికి ఇంటి పట్టాలు ఇచ్చి ఇళ్ల నిర్మాణాలు చేపడుతున్నాం. సొంత స్థలాలు ఉన్న దాదాపు 400 మందికి ఇల్లు మంజూరు చేయించారు. సంక్షేమ పథకాల ద్వారా ప్రతి ఇంటికీ లక్షలాది రూపాయల లబ్ది చేకూరింది. జగనన్న ముఖ్యమంత్రి నేను ఎమ్మెల్యే అయిన తర్వాత ప్రసన్నాయన పల్లి పంచాయితీలో కనీసం వసతుల కల్పనకు ప్రత్యేక చర్యలు తీసుకున్నాం. దాదాపు కోటి 20 లక్షలతో రోడ్లు, డ్రైన్లు నిర్మాణానికి చర్యలు తీసుకుంటున్నాం. అంతేకాకుండా ప్రత్యేక రగాంట్‌తో మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతాం. పంచాయితీలో పన్నుల వసూళ్లకు బాగా అవకాశం ఉంది. అయితే పన్నులు వసూలు చేశారా..? లేదా..? చేసి ఉంటే ఏమైనా దుర్వినియోగం చేశారా..? అనే అంశంపై విచారణకు ఆదేశించాం. ప్రతి పైసాను పంచాయితీ అభివృద్ధికి ఖర్చు చేసేలా చర్యలు తీసుకుంటాం. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్లు, ఎంపిపిలు, జడ్పిటిసిలు, వైస్ ఎంపిపిలు, ఎంపిటిసిలు, సర్పంచులు, చైర్మన్లు, డైరెక్టర్లు, గృహ సారధులు, ఫీల్డ్ అసిస్టెంట్లు, స్టోర్ డీలర్లు, మండల నాయకులు, కార్యకర్తలు, సచివాలయ సిబ్బంది, వాలెంటీర్లు, ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

విజిలెన్స్ వారోత్సవాలను జయప్రదం చేద్దాం

- విజిలెన్స్ డిపార్ట్ మెంట్ ఎస్పి మునిరామయ్య - యువతకు రేపటి రోజున పోటీలు

విజిలెన్స్ డిపార్ట్‌మెంట్ ఎస్పీ మునిరామయ్యకు పుష్పగుచ్ఛం అందజేస్తున్న దృశ్యం

అనంతపురం న్యూటౌన్, నవంబర్ 4 ప్రభాతవార్త విజిలెన్స్ వారోత్సవాలలో భాగంగా యువతకు అవినీతి నిర్మూలనపై నిర్వహిస్తున్న అవగాహన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేయాలని అనంతపురం జిల్లా విజిలెన్స్ డిపార్ట్‌మెంట్ ఎస్పీ మునిరామయ్య వారిని ఆహ్వానించిన నెహ్రూ యువ కేంద్రం అనంతపురం ప్రతి నిధులు. ప్రతి సంవత్సరం అక్టోబర్ 31వ తారీఖు నుంచి నవంబర్ 5వ తారీఖు వరకు కేంద్ర విజిలెన్స్ కమిషన్ వారు దేశం మొత్తం అవినీతి నిర్మూలనపై ప్రజల్లో అవగాహన కల్పించడానికి జాతీయ విజిలెన్స్ వారోత్సవాలు నిర్వహించడం జరుగుతుంది. అదే విధంగా నేటి యువత రేపటి దేశ నిర్మాణంలో ప్రభుత్వ అధికారులుగా అనేక పదోన్నతులు నిర్వహిస్తారు. కాబట్టి వారికి యుక్త వయస్సు నుంచి అవినీతి నిర్మూలనపై అవగాహన పెంచేందుకు నెహ్రూ యువ కేంద్రం అనంతపురం, జాతీయ యువజన వ్యవహారాలు, క్రీడా శాఖ, భారత్ ప్రభుత్వం వారు ఎస్సార్ ఎడ్యుకేషన్ సొసైటీ, ప్రగతి పథం యూత్ అసోషియేషన్ వారితో సంయుక్తంగా నవంబర్ 5వ తారీఖున జిల్లాలో 18 నుంచి 29 సంవత్సరాల వయస్సు కలిగినటువంటి యువతకు నెహ్రూ యువ కేంద్రం మీటింగ్ హాల్‌లో క్విజ్, వక్తృత్వ పోటీలు నవంబర్ 5వ తారీఖు ఉదయం 9:30 గంటలకు నిర్వహిస్తున్నారు. ఇందులో పాల్గొన్న ప్రతి ఒక్క యువకుడికి కేంద్ర ప్రభుత్వ ప్రశంసా పత్రం, విజేతలకు ప్రశంసా పత్రాలు, బహుమతులు అందించడానికి ముఖ్య అతిథిగా విచ్చేయాలని అనంతపురం జిల్లా నూతన విజిలెన్స్ డిపార్ట్‌మెంట్ ఎస్పీగా బాధ్యతలు స్వీకరించినటు వంటి ఎం.ముని రామయ్యని నెహ్రూ యువ కేంద్రం అనంతపురం ప్రోగ్రామ్ ఇన్‌చార్జ్ శ్రీనివాసులు, రాష్ట్రపతి అవార్డు గ్రహీత భరత్, ఎస్సార్ ఎడ్యుకేషన్ సొసైటీ వ్యవస్థాపకులు సుంకర రమేష్, యువ జాగృతి సంస్థల వ్యవస్థాపకులు వెంకటేష్, కాపునాడు జిల్లా అధ్యక్షులు పేరూరు శీను, ఆహ్వానించడం జరిగింది.

ముఖ్యమంత్రి పర్యటన విజయవంతంచేయాలి - ఎమ్మెల్యే

సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్ రె